మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | మంగళవారం | 19-08-2025 | సంపుటి : 14 | సంచిక :74 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Tuesday | 19-08-2025 | Volume :14 | Issue:74 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలుకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

## 23న టీపీసీసీ పీఏసీ భేటీ



హైదరాబాద్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం వీలున్న అన్ని అవకాశాలనూ పరిశీలిస్తోంది. ఈ అంశంపై చర్చించేందుకు టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) ఈ నెల 23న సమావేశం కానుంది. గాంధీభవన్‌లో జరగనున్న ఈ భేటీలో ప్రధానంగా ఈ అంశంపైనే చర్చించి.. పార్టీ పరంగా నిర్ణయానికి రానున్నారు. అనంతరం దానికి అనుగుణంగా రాష్ట్ర మంత్రివర్గంలో సమీక్షించి.. ప్రభుత్వపరంగా నిర్ణయం తీసుకోనున్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తూ అసెంబ్లీ ఆమోదించిన బిల్లు, పంచాయతీరాజ్ ఎన్నికల్లో రిజర్వేషన్లపై ఉన్న పరిమితిని ఎత్తివేస్తూ తీసుకువచ్చిన ఆర్డినెన్సు రెండూ కేంద్ర ప్రభుత్వం వద్ద పరిశీలనలో ఉన్న విషయం తెలిసిందే. అయితే నెలలు గడుస్తున్నా వీటిపై కేంద్రం ఎలాంటి నిర్ణయమూ తీసుకోకపోవడంతో అసెంబ్లీలో తీర్మానం ద్వారా జీవో తీసుకువస్తే ఎలా ఉంటుందన్నదానిపై న్యాయ నిపుణులతో రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు సమీక్షిస్తున్నారు. లేదా స్థానిక ఎన్నికల్లో పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించి ముందుకు వెళ్లాలన్న అంశంపైనా పరిశీలన జరుగుతోంది. ఈ అంశాలపై చర్చించేందుకు పీఏసీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ భేటీలో నిర్ణయించారు. అయితే రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల కారణంగా ఈ భేటీ వాయిదా పడుతూ వచ్చింది. కాగా, సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం మహేశ్‌గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్‌లతో తన నివాసంలో సమావేశమయ్యారు. ఈ నెల 23న సాయంత్రం 5 గంటలకు టీపీసీసీ పీఏసీ సమావేశం నిర్వహించాలని

2లో



## బీసీల మేప్పకేనా

హైదరాబాద్: నగరంలో సర్దార్? సర్వాయి పాపన్న గౌడ్? విగ్రహానికి ఇవాళ(సోమవారం) శంకుస్థాపన జరగనుంది. ఉదయం 10.30కు ట్యాంక్ బండ్ పై బుద్ధ పూర్ణిమ ప్రాజెక్టు ఆఫీస్? ఎదురుగా, అమరజ్యోతి పక్కన స్థలంలో సర్దార్? సర్వాయి పాపన్న గౌడ్? విగ్రహానికి సీఎం రేవంత్ శంకుస్థాపన చేయనున్నారు. సర్వాయి పాపన్న గౌడ్ ?జయంతి సందర్భంగా విగ్రహానికి శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం 11 గంటలకు రవీంద్ర భారతిలో పాపన్న గౌడ్ జయంతి వేడుకలకు ఆయన హాజరవుతారు.సర్వాయి పాపన్న గౌడ్ ?జయంతి వేడుకల ముగించుకుని సాయంత్రం 4 గంటల నుంచి 7 గంటల వరకు సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో గ్రూప్ ఇన్సూరెన్స్ పాలసీలు, %%-ఫైబర్‌పై అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. అయితే.. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల చర్చలు నడుస్తున్న వేళ.. బీసీ నాయకుడిగా పేరున్న సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేయడంపై పలు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. బీసీల సానుభూతి, అండదండలు పొందడానికే రేవంత్ సర్కార్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. బీసీల పూర్తి మద్దతు కోసం.. కాంగ్రెస్ వ్యూహాలు రచిస్తుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. అయితే రాష్ట్రంలో బీసీలను సంఘటితం చేసేందుకే విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు. కాగా, విగ్రహం ఏర్పాటుతో కాంగ్రెస్ వ్యూహం ఫలిస్తుందో లేదో వేచి చూడాలి.మరోవైపు మౌలిక సదుపాయాలు, మూల ధన పనులపై ఇవాళ కేబినెట్ సబ్ కమిటీ సమావేశం కానుంది. సచివాలయంలో సాయంత్రం 4 గంటలకు కేబినెట్ సబ్ కమిటీ భేటీ కానుంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు హాజరుకానున్నారు. రాష్ట్రంలో ప్రజలకు అందుతున్న మౌలిక సదుపాయాలపై చర్చలు జరగనున్నాయి. భారీ వర్షాలు దృష్ట్యా తీసుకోవల్సిన చర్యలపై కూడా మంత్రులు సమీక్షించనున్నారు.


## జలాల్లో వాటా తేలాకే.



విశాఖపట్నం, ఆగస్టు 18 నదుల వరద జలాలపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇరు రాష్ట్రాల వాటా ఎంతెంతో తేలిన తర్వాతే ప్రాజెక్టులు కట్టుకుంటే న్యాయబద్ధంగా ఉంటుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాజకీయ ప్రయోజనాల కంటే తమకు రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని.. తెలంగాణ తెచ్చుకున్నదే నదీ జలాల కోసం, బీడు భూములను సాగులోకి తెచ్చుకోవడం కోసమని చెప్పారు. ఏపీలోని విశాఖ నగర పర్యటనకు వచ్చిన భట్టి ఆదివారం ఉదయం అక్కడ మీడియాతో మాట్లాడారు. సముద్రంలోకి వెళ్లే జలాలు అంటూ ఏపీ నేతలు మాట్లాడటం సరికాదని పేర్కొన్నారు. గోదావరి నదిపై తెలంగాణ చేపట్టిన ఇందిరాసాగర్, రాజీవ్‌సాగర్, దేవాదుల వంటి ప్రాజెక్టులు పూర్తికాలేదని చెప్పారు. తమ ప్రాజెక్టులు వాటాలు తేల్చి మిగిలిన వాటిని సమృద్ధిగా వాడుకోవచ్చని పేర్కొన్నారు. అలాకాకుండా తమ అవసరాలు తీరకుండా దిగువన ప్రాజెక్టులు నిర్మిస్తే.. భవిష్యత్తులో నీటి కేటాయింపుల సమస్యలు వస్తాయని స్పష్టం చేశారు. నీటి వాటాలు తేల్చాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని తెలిపారు. తెలంగాణ కాంగ్రెసలో అసమ్మతి లేదని, పార్టీ తెలంగాణలో బలంగా ఉండాలనే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కోరుతున్నారని భట్టి చెప్పారు. ఏపీలో కూడా కాంగ్రెస్ బలపడుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. జాతీయ రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ మళ్లీ వెలుగొందుతుందని పేర్కొన్నారు. చంద్రబాబు, రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి హాట్‌లైన్‌లో టచ్‌లో ఉన్నారంటూ వైఎస్ జగన్ చేసిన ఆరోపణలు ఆయన వ్యక్తిగతమన్నారు. కాగా, నచ్చిన పాలకులను ఎన్నుకునేందుకు రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కును కేంద్ర పాలకులు కాలరాస్తున్నారని భట్టి విమర్శించారు. అందుకే తమ నాయకుడు రాహుల్‌గాంధీ ఉద్యమిస్తున్నారని, ప్రజలు కూడా ఈ పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## రెరా చట్టంతో రియల్టీపై ప్రజల్లో పెరిగిన విశ్వాసం

**రెరా చట్టం వల్ల రియల్ ఎస్టేట్ రంగంపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి పేర్కొన్నారు. పారదర్శకత, బాధ్యతాయుత పాలన రియల్ ఎస్టేట్ రంగానికి బలమైన పునాది అని తెలిపారు.**




హైదరాబాద్ సిటీ, ఆగస్టు 18 రెరా చట్టం వల్ల రియల్ ఎస్టేట్ రంగంపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి పేర్కొన్నారు. పారదర్శకత, బాధ్యతాయుత పాలన రియల్ ఎస్టేట్ రంగానికి బలమైన పునాది అని తెలిపారు. హైదరాబాద్‌లో మూడు రోజులు జరిగిన క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో ఆదివారం ముగిసింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడారు. హైదరాబాద్‌ను వ్యాక్సిన్ రాజధానిగా ఎదగడమేకాకుండా ఫార్మా, ఐటీ, హెల్త్‌కేర్, సీడ్ ఎగుమతుల్లో నగరం అగ్రగామిగా నిలిచిందన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్), రీజినల్ రింగ్ రైలు, మెట్రో విస్తరణ వంటి మెగా ప్రాజెక్టులు నగర కనెక్టివిటీని పెంచి కొత్త అభివృద్ధి అవకాశాలను కలిగిస్తాయని తెలిపారు. వరంగల్ విమానాశ్రయం పునరుద్ధరణ, ఆదిలాబాద్ ఎయిర్‌బేస్‌ను కమర్షియల్‌గా మార్చే ప్రయత్నాలు రాష్ట్రానికి ప్రయోజనం చేకూరుస్తాయన్నారు. కేంద్రం నుంచి తెలంగాణ మౌలిక వసతుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందుతుందని పేర్కొన్నారు. హైదరాబాద్‌ను గ్లోబల్ టెక్నాలజీ, పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దే దిశగా కృషి జరుగుతోందని చెప్పారు. ప్రజలు దేశీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలన్న ప్రధాని పిలుపునకు స్పందించాలని కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. క్రెడాయ్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎన్.జయదీప రెడ్డి మాట్లాడుతూ మూడు రోజుల ప్రదర్శనలో 70కి పైగా డెవలపర్లు, 300కి పైగా రెరా అనుమతి ఉన్న ప్రాజెక్టులు పాలుపంచుకోగా.. డెవలపర్లకు సుమారు రూ.400కోట్ల వ్యాపారావకాశాలు వచ్చినట్టు తెలిపారు. ఈ ప్రదర్శనకు 50వేల మందికి పైగా సందర్శకులు వచ్చారు. కార్యక్రమంలో క్రెడాయ్ హైదరాబాద్ ప్రతినిధులు బి.జగన్నాథరావు, కాంతి కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్రధాని మోదీతో శుభాంశు శుక్లా భేటీ



న్యూఢిల్లీ: అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకుని స్వదేశానికి చేరుకున్న భారత వ్యోమగామి శుభాంశు శుక్లా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆయన నివాసంలో సోమవారంనాడు కలుసుకున్నారు. ఇస్రో అస్ట్రోనాట్ జాకెట్ ధరించి వచ్చిన శుభాంశును మోదీ ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా రోదసి ప్రయాణ విశేషాలను ప్రధానితో ఆయన పంచుకున్నారు. యాత్ర విజయవంతం కావడంపై ప్రధాని శుభాంశును అభినందించారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా శుభాంశు తన బృందంతో జూన్ 25 నుంచి జూలై 15 వరకూ ఐఎస్ఎస్ యాత్ర జరిపారు. ఐఎస్ఎస్‌కు పర్యటించిన తొలి భారతీయ వ్యోమగామిగా ఆయన గుర్తింపు పొందారు. 18 రోజుల మిషన్ పూర్తి చేసుకుని జూలై 15న ఆయన తిరిగి భూమిపై కాలుపెట్టారు. ఆదివారంనాడు ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ వద్ద ఆయనకు ఘన స్వాగతం లభించింది. శుభాంశు కుటుంబ సభ్యులతో పాటు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, ఇస్రో ఛైర్మన్ వి.నారాయణ, పెద్ద సంఖ్యలో ప్రజలు సాదర స్వాగతం పలికారు.కాగా, శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్ర విజయవంతం కావడంలో లోక్‌సభలో సోమవారంనాడు ప్రత్యేక చర్చ జరిపారు. శుక్లా పర్యటన విజయవంతం కావడాన్ని స్పీకర్ ఓం బిర్లా అభినందించారు. ఇది భారతదేశంలోని ప్రతి పౌరునికి, ముఖ్యంగా యువకులకు స్ఫూరిదాయకమన్నారు.

## రేవంత్ ప్రభుత్వం మౌనమెందుకు



సంగారెడ్డి జిల్లా, ఆగస్టు18 గురుకులాల్లో విష జ్వరాలు ప్రబలుతుంటే పరిష్కరించే ఆలోచన లేదు, జ్వరం వచ్చిన పిల్లలకు నాణ్యమైన వైద్యం అందించాలన్న సోయి కూడా రేవంత్ ప్రభుత్వానికి ఎందుకు ఉండటం

2లో

# 23న టీపీసీసీ పీఏసీ భేటీ

నిర్ణయించారు. స్థానిక ఎన్నికలు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతోపాటు సంస్థాగతంగా పార్టీ నిర్మాణంపైనా పీఏసీ భేటీలో చర్చించనున్నారు. అనంతరం ఒకటి, రెండు రోజుల తరువాత బీసీ రిజర్వేషన్లు, కాళేశ్వరంపై పీసీ ఘోష్ కమిషన్ నివేదిక, అసెంబ్లీ సమావేశాల నిర్వహణ తదితర అంశాలపై క్యాబినెట్ భేటీ జరగనుంది. పీఏసీలో తీసుకున్న నిర్ణయాల ఆధారంగా.. బీసీ రిజర్వేషన్లపై క్యాబినెట్ ఒక నిర్ణయానికి రానుంది. ఇదిలా ఉండగా ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డితో కాంగ్రెస్ సీనియర్ నేత వి.హన్మంతరావు కూడా సమావేశమయ్యారు. ఈ నెల 22న శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలో అమరవీరుల స్మారక స్తూపం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా ముఖ్యమంత్రిని ఆహ్వానించారు.

# రేవంత్ ప్రభుత్వం మౌనమెందుకు

లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్(%‌శ%) వేదికగా ట్వీట్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తు బంగారుమయం చేస్తానంటూ స్పీచులు దంచే రేవంత్ రెడ్డికి.. సంగారెడ్డి జిల్లా సింగూరు గురుకుల పాఠశాల విద్యార్థుల అవస్థలు కనిపించడం లేదా? అని నిలదీశారు మాజీ మంత్రి హరీష్‌రావు. 40 మందికి పైగా విద్యార్థులు విష జ్వరాలతో ఇబ్బంది పడుతుంటే ఆస్పత్రికి తరలించి వైద్యం అందించకుండా రేవంత్ ప్రభుత్వం ఎందుకు చోద్యం చూస్తోందని మండిపడ్డారు. విద్యార్థులను గురుకులంలోనే ఉంచి అరకొర వైద్యం అందించాల్సిన దుస్థితి ఎందుకు వచ్చింది? అని ప్రశ్నించారు. రేవంత్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఇతర విద్యార్థులకు విష జ్వరాలు సోకే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి వెంటనే విద్యార్థులను ఆస్పత్రులకు తరలించి మెరుగైన వైద్యం అందించాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకులాల్లో విష జ్వరాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మాజీ మంత్రి హరీష్‌రావు.రేవంత్‌రెడ్డి రెండేళ్ల పాలనలో పెండింగ్ బిల్లుల కోసం రెండు సార్లు సచివాలయంలో కాంట్రాక్టర్లు ధర్నా చేసే స్థితి రావడం దేశంలో ఇదే మొదటిసారి కావచ్చని మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శించారు. మొన్న కమీషన్లు ఇవ్వకపోతే బిల్లులు క్లియర్ చేయడం లేదని కాంట్రాక్టర్లు సచివాలయంలోని ఆర్థిక మంత్రి కార్యాలయాన్ని ముట్టడించారని గుర్తుచేశారు. నేడు అదే సచివాలయం సెకండ్ ఫ్లోర్ ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ ఎదుట కాంట్రాక్టర్ల మెరుపు ధర్నా చేశారని చెప్పుకొచ్చారు. కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వడంలో సీనియారిటీ పాటించకుండా, కమీషన్లు దండుకుంటున్నారనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం ఉంటుందని ప్రశ్నించారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వమా? లేక స్కాంగ్రెస్ ప్రభుత్వమా? అని ఎద్దేవా చేశారు. ఒక మిషన్ లేదు, విజన్ లేదు, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్నది ఒక్కటే.. టార్గెట్ కమీషన్! అని సెటైర్లు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు ఇలాగే కొనసాగితే ప్రజలంతా ఏకమై ఎక్కడిక్కడ నిలదీస్తారు... తస్మాత్ జాగ్రత్త అని హరీష్‌రావు హెచ్చరించారు.

# ఉప్పల్ డివిజన్ సమస్యలను పరిష్కరించాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బిజెపి అధ్యక్షులు మార్నేని ఫణిందర్



**ఉప్పల్, ఆగస్టు 18 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ బిజెపి అధ్యక్షుడు మార్నేని ఫణిందర్ ఆధ్వర్యంలో సోమవారం జిహెచ్ఎంసి ప్రజావాణిలో ఉప్పల్ సర్కిల్ డిసి రాజు ని కలిసి డివిజన్లోని పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు , ఈ సందర్భంగా ఫణిందర్ డిసి రాజు తో మాట్లాడుతూ ఉప్పల్ డివిజన్లోని పలు కాలనీలలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని, ఎక్కడపడితే అక్కడ గుంతలు తవ్వుతున్నారని వివరించారు. రానున్న వినాయక చవితి పండుగ సందర్భంగా మండపాలకి వినాయకుని ప్రతిమలు తీసుకురావాలంటే చాలా ఇబ్బందికరంగా మారాయని కొన్నిచోట్ల రోడ్లు రిపేర్ చేసేటప్పుడు ప్రత్యామ్నాయ రోడ్డు కూడా దుర్వినియోగంగా ఉందని ఎక్కడబడితే అక్కడ దుర్గంధం వాసన వస్తుందని శానిటేషన్ పనులు సక్రమంగా చేపట్టలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విఠల్ రావు ముదిరాజ్ , సీనియర్ నాయకులు శ్రీధర్ గుప్తా, కార్యవర్గ సభ్యులు నవీన్ , ఉదయ్, కార్తీక్, భాస్కర్ గౌడ్,దయాకర్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్,భాస్కర్ బండారి, గణేష్, సుధాకర్, కుమార్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలలో పాల్గొన్న అరుణ్ పటేల్, గౌడ సంఘం నాయకులు




**ఉప్పల్, ఆగస్టు 18 ( నమస్తే హైదరాబాద్ )** హబ్సిగూడ డివిజన్ వెంకట్ రెడ్డి నగర్ బస్టాండ్ లో సోమవారం ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మల్లేష్ గౌడ్, వేములకొండ వెన్నకన్న గౌడ్, శంకరయ్య గౌడ్, పూజారి సోమయ్య గౌడ్, కంకటి వినయ్ గౌడ్, ఆనంద్ గౌడ్,మల్లేష్ గౌడ్, బొండయ్య గౌడ్,రాంచందర్ గౌడ్, కృష్ణ గౌడ్,పారశురాం గౌడ్,శ్రీకాంత్ గౌడ్,అరవింద్ గౌడ్, మధు గౌడ్, హరీష్ గౌడ్,సన్నీ గౌడ్,వెంకటేష్ గౌడ్,సత్యనారాయణ గౌడ్,కృష్ణ గౌడ్, స్వామి గౌడ్,రమేష్ గౌడ్, ఐలేష్ గౌడ్,నరేష్ గౌడ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు బిళ్ళకంటి యాదయ్య, శ్రీరాములు, గడ్డం లక్ష్మారెడ్డి, ప్యాట మురళి, గడ్డం నర్సిమా, మల్లయ్య, కిషోర్, వాసు,నాయక్,రఘు,ప్రకాష్,సంపత్, భాను, అరవింద్, అశోక్,పాషా,శశి ముదిరాజ్, సుమిత్,హరీష్ గౌడ్, భాస్కర్, గౌడ్ నాయకులు పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బహుజనుల అగ్గి పోరాట సర్వాయి పాపన్న ఆయన చూపిన బాటలో మనమందరం నడిచి బీసీల హక్కుల కోసం పోరాడాలని పేర్కొన్నారు.

# పారదర్శకత, వేగవంతమైన అనుమతులకు "సింగిల్ విండో సొల్యూషన్"గా ప్రెస్ సేవా పోర్టల్: పీఆర్‌జీఐ యోగేష్ బవేజా

## ప్రచురణకర్తల సమస్యలపై పీఐబి హైదరాబాద్ ఆధ్వర్యంలో 'వార్తలాప్' వర్క్‌షాప్ నిర్వహణ









**హైదరాబాద్, ఆగస్టు 18, 2025 (నమస్తే హైదరాబాద్):** సమాచార ప్రసార మంత్రిత్వశాఖ పరిధిలోని పత్రికా సమాచార కార్యాలయం (పీఐబి), హైదరాబాద్ ఆధ్వర్యంలో సీజీఓ టవర్స్, కవాడిగూడ, హైదరాబాద్‌లో ప్రచురణకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలపై 'వార్తలాప్' పేరుతో ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (పీఆర్‌జీఐ) శ్రీ యోగేష్ బవేజా మాట్లాడుతూ, ప్రెస్ సేవా పోర్టల్‌ను సింగిల్ విండో సొల్యూషన్‌గా ప్రవేశపెట్టినట్టు తెలిపారు. ఈ పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ సులభతరం అవుతుందని, పారదర్శకత పెరుగుతుందని, అనుమతులు వేగవంతం అవుతాయని, ప్రచురణకర్తలకు మరింత సౌలభ్యం లభిస్తుందని వివరించారు. శ్రీమతి శృతి పాటిల్, పీఐబి హైదరాబాద్ అదనపు డైరెక్టర్ జనరల్ మాట్లాడుతూ, తెలంగాణలో తొలిసారి ఇలాంటి ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించామని, ఇది ప్రచురణకర్తలకు తమ సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం కల్పిస్తుందని తెలిపారు. పీఆర్‌జీఐ సహకారంతో, త్వరలో ప్రచురణకర్తల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయనున్నట్టు ఆమె వెల్లడించారు. శ్రీ అశుతోష్ మొహ్లే, డిప్యూటీ ప్రెస్ రిజిస్ట్రార్ కొత్త చట్టంపై ప్రజెంటేషన్ ద్వారా ప్రచురణకర్తలకు అవగాహన కల్పించారు. 2024 మార్చి నుంచి రిజిస్ట్రేషన్ పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో జరుగుతోందని, 60 రోజుల్లోగా స్పందన రాకపోతే దరఖాస్తులు డీమ్డ్ అప్రూవ్ గా పరిగణించబడతాయని ఆయన తెలిపారు. ప్రచురణకర్తలు ఏజెంట్ల సహాయం తీసుకోకుండా నేరుగా పీఆర్‌జీఐ పోర్టల్ వాడాలని ఆయన సూచించారు. శ్రీ గౌరవ్ శర్మ, ఎన్ఐసీ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రెస్ సేవా పోర్టల్ గురించి లైవ్ డెమో ద్వారా వివరించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి వచ్చిన ప్రచురణకర్తలు ఈ వర్క్ షాప్ లో చురుకుగా పాల్గొని, తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పీఐబి అధికారులు డాక్టర్ మానస్ కృష్ణ కాంత్, డిప్యూటీ డైరెక్టర్, మీడియా అండ్ కమ్యూనికేషన్ ఆఫీసర్లు శ్రీమతి గాయత్రి, శ్రీ శివచరణ్ రెడ్డి, అలాగే ఐఅండ్‌పీఆర్ అధికారులు, రెండు రాష్ట్రాల నుండి వచ్చిన ప్రచురణకర్తలు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు పరచాలి

**– బిఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నేర్దం భాస్కర్ గౌడ్**






**ఉప్పల్, ఆగస్టు 18 ( నమస్తే హైదరాబాద్ ):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి ని ఆదర్శనగర్ లో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎస్సీ సెల్ చైర్మన్ ప్రీతం, రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్యదర్శి నేర్దం భాస్కర్ గౌడ్ లు హాజరై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నేర్దం భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో బీసీ బిడ్డలు వారి ఆత్మ గౌరవానికి ప్రతిరూపంగా రాజ్యాధికారం కోసం కృషి చేయాలి అన్నారు. ప్రభుత్వంలో బీసీలకు రావాల్సిన హక్కు ల కోసం ఉ ద్యమించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 42 శాతం రిజర్వేషన్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలులోకి తేవాలని విజ్ఞప్తి చేశారు. త్వరలో జరిగే సర్పంచ్, జెడ్పిటిసి ఎన్నికల్లో బీసీలకు 42 శాతం అమలు జరిగేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమానికి సత్యరాజ్ గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో నవీన్, బజాజ్ జగన్ గౌడ్,
గాయకుడు బిచ్చు నాయక్,కొంపల్లి రవీందర్ ముదిరాజ్, తెలంగాణ సంపత్,కరాటే ప్రసాద్
జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీకాంత్ గౌడ్
మాస శేఖర్,పరమేష్,శ్రీనివాస్ గౌడ్, ఆనంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పెదకూరపాడు జడ్పీ హైస్కూల్లో ఉచిత వైద్య శిబిరం

**నమస్తే హైదరాబాద్ :** సమగ్ర శిక్ష వారి సహిత విద్య విభాగం వారి ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉచిత వైద్య క్యాంపు పెదకూరపాడు జడ్పీ హైస్కూల్లో సోమవారం ప్రారంభించారు పెదకూరపాడు నియోజకవర్గ స్థాయిలో అచ్చంపేట, అమరావతి, క్రోసూరు, బెల్లంకొండ, పెదకూరపాడు ప్రాంతాలకు చెందిన దివ్యాంగ విద్యార్థులకు వైద్య పరీక్షలు జరిపి వ్యాధి నిర్ధారణ చేసి ఉచిత పరికరాలు వీల్ చైర్స్, వాకింగ్ స్టిక్స్, దృశ్య శ్రావణ పరికరాలు పెదకూరపాడు జడ్పీ హైస్కూల్లో అందించబడతాయి ఈ కార్యక్రమానికి విద్యాశాఖ అధికారులు ఏ కుల ప్రసాదరావు, తాడిశెట్టి సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు కె.వి.రమణ, ముఖ్య అతిథులుగా బెల్లంకొండ గోపాలరావు, ఏటుకూరి బ్రహ్మయ్య, గల్లా బాబురావు, మద్దినేని సత్యనారాయణ, పల్నాడు జిల్లా ఐఇడి కోఆర్డినేటర్ సెల్వరాజ్, ఐదు మండలాల నుంచి విచ్చేసిన విద్యార్థులకు పరీక్షల నిర్వహించడానికి వైద్య బృందం పాల్గొన్నారు



# అభయాంజనేయ స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి : కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్

## ౧-అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్ బన్నాల





**ఉప్పల్ ఆగస్టు 18 ( నమస్తే హైదరాబాద్):** చిల్కానగర్ డివిజన్లోని ఎన్జీఆర్ఐ జీ క్యాపిటల్ వద్ద శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవ మహోత్సవంలో ముఖ్య అతిథులుగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ ఎన్జీఆర్ఐ అభయాంజనేయ స్వామి ఆలయం ఎంతో ప్రఖ్యాతి గాంచిన ఆలయమని ఇక్కడ కోరుకున్న కోరికలు అన్ని నెరవేరుతాయని ఆ అభయ ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో కె వెంకన్న , ఆలయ చైర్మన్ దిక్కుమల్ల అంజయ్య గుప్తా, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, నాయకులు కోకుండా జగన్, రామాంజనేయులు, శ్యామ్, డోనర్ సంతోష్ కుమార్ నంద, వేణుగోపాల్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, అర్చకులు గంభీపురం రవీంద్ర శర్మ , సంతోష్,మాజీ చైర్మన్లు లక్ష్మీనారాయణ, నాగయ్య, అంజయ్య, వెంకట్ రెడ్డి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఎరుకల బస్తి, శ్రీరామ్ నగర్ కాలనీలలో త్వరలో రోడ్లు డ్రైనేజీ పనులు చేపడతాం : కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్



**నాచారం, ఆగస్టు 18 ( నమస్తే హైదరాబాద్ ):** నాచారం డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్, ఎరుకల బస్తిలలో కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ సోమవారం అధికారులతో కలిసి పాదయాత్ర చేసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ప్రధానంగా భూగర్భ డ్రైనేజీ సమస్యలు, రోడ్ల విషయమై పర్యటించడం జరిగింది. ఇప్పటికే జరిగిన కొంతమేర రోడ్లు డ్రైనేజీలు కాకుండా ఇంకా కావాల్సిన డ్రైనేజీ నిర్మాణాలు సిమెంటు రోడ్లను గుర్తించడం జరిగింది. తక్షణమే ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులకు కార్పొరేటర్ సూచించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్లోని అన్ని కాలనీలలో దాదాపుగా అన్ని పనులు చేసుకుంటూ వచ్చామని, ఇప్పుడు శ్రీరామ్ నగర్, ఎరుకల బస్తీలలో త్వరలోనే రోడ్లు డ్రైనేజీలు నిర్మిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సిరాజుద్దీన్, ఏ. ఈ. వినీత్, విజయ్ కుమార్, శివ, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఎరుకల బస్తి, శ్రీరామ్ నగర్ కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సామాజిక సమానత్వం కోసం పోరాడిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న : కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్



**ఉప్పల్, ఆగస్టు 18 ( నమస్తే హైదరాబాద్)** చిల్కానగర్ డివిజన్ లోని నోవా బంకెట్ హాల్ వద్ద సర్దార్ సర్వాయి పాపన్న కమిటీ ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకుని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ వారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవం సామాజిక రాజకీయ సమానత్వం కోసం పోరాడిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు .కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న కమిటీ సభ్యులు నేర్ధం భాస్కర్ గౌడ్, గజ్జల సత్యరాజ్ గౌడ్, భూత్కూరి నవీన్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి ,కోకొండ జగన్, రామాంజనేయులు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజేందర్ రెడ్డి అంతిమ యాత్రలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్, ఆగస్టు 18 ( నమస్తే హైదరాబాద్ ):** రామంతాపూర్ ఘటనలో మృతి చెందిన రాజేందర్ రెడ్డి కుటుంబాన్ని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. హబ్సిగూడ రవీందర్ నగర్ లోని రాజేందర్ రెడ్డి నివాసానికి పరమేశ్వర్ రెడ్డి చేరుకున్నారు. అనంతరం వారి బంధు మిత్రులతో కలిసి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

# పేదల హక్కుల కోసం పోరాడిన మహనీయులు పాపన్న.ఎమ్మెల్యే కడియం శ్రీహరి

## 560 జీవో ప్రకారం ఐదు ఎకరాల భూమి కేటాయించాలి

## బుర్ర శ్రీనివాస్ గౌడ్ గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి





**కాజీపేట ఆగస్టు 18 నమస్తే హైదరాబాద్** పేదల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం కాజీపేట మండలం రాంపూర్ గ్రామంలో కల్లుగీతా కార్మిక సంఘం మండల అధ్యక్షులు బండి రంజిత్ గౌడ్ ఆధ్వర్యంలో సొసైటీ అధ్యక్షులు గడ్డం వీరాంజనేయులు గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి కల్లు గీత కార్మిక సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 350 ఏళ్ల క్రితమే పేదల పక్షాన నిలబడి పోరాడిన యోధుడని, పాపన్న వీరత్వాన్ని దృష్టిలో ఉంచుకొని ఆయన విగ్రహానికి హైదరాబాదులో ముఖ్యమంత్రి భూమి పూజ చేస్తున్నారని, ట్యాంకుబండు పైన ఉన్న వీరుల విగ్రహాల పక్కన ఆయన విగ్రహాన్ని కూడా నెలకొల్పబోతున్నారని, పాపన్నను ఆదర్శంగా తీసుకొని ఉద్యమ స్ఫూర్తితో మన హక్కులను సాధించుకొనుటకు ముందుకు రావాలని ఆయన కోరారు. గీతా కార్మికుల సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని ఆయన తెలిపారు. అనంతరం కలిగితా కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గీతా కార్మికులు కొట్లాడి తెచ్చుకున్న 560 జీవో ప్రకారం సొసైటీలకు 5 ఎకరాల భూమి కేటాయించాలని, తక్షణమే అందరికీ సేఫ్టీ మోకులు అందించి గీతా కార్మికుల ప్రాణాలు కాపాడాలని, సర్దార్ సర్వాయి పాపన్న భవన నిర్మాణానికి ప్రభుత్వ భూమి ఎకరం కేటాయించాలని ఆయన ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మునిగాల సరోజన, కల్లుగీతా కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గౌని సాంబయ్య గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు కాసగోని రవి గౌడ్, సోషల్ మీడియా ఇన్చార్జ్ జనగాని సాయికుమార్ గౌడ్, కాజీపేట మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల విజయ్ గౌడ్, ధర్మసాగర్ మండల అధ్యక్ష కార్యదర్శులు చింత మధు గౌడ్, ముందు విజేందర్ గౌడ్, సీనియర్ నాయకులు గడ్డం యాదగిరి గౌడ్, వివిధ గ్రామాల సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు, గీతా కార్మికులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సురేష్ యాదవ్ అంతిమ యాత్రలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్, ఆగస్టు 18 ( నమస్తే హైదరాబాద్):** రామంతాపూర్ ఘటనలో మృతి చెందిన సురేష్ యాదవ్ కుటుంబాన్ని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.రామంతాపూర్ ఓల్డ్ విలేజ్ లోని సురేష్ యాదవ్ నివాసానికి పరమేశ్వర్ రెడ్డి చేరుకున్నారు. అనంతరం వారి బంధు మిత్రులతో కలిసి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

# పస్తాల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన



**నాగారం, నమస్తే హైదరాబాద్:(ఆగష్టు 18)** మండల పరిధిలోని పస్తాల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాల పాలనలో ఒక్క ఇళ్ల కూడా ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోపే నిరుపేదలకు సొంతింటి కళను సాకారం చేస్తుందన్నారు. రైతు రుణమాఫీ, రైతు బరోసా, ఉచిత విద్యుత్, ఫ్రీ బస్సు వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బండగొర్ల కుమారస్వామి, నాయకులు వడ్లకొండ వెంకన్న, పోగుల విక్రమ్, జలగం అబ్బయ్య, జక్కి లింగయ్య, కాట్రేవుల అంజయ్య, పులుసు మల్లయ్య, కట్ల రమేష్, అశోక్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# విధులకు కొడుతున్న అధికారులపై చర్యల లేవి! అధికారులపై చర్య సార్

**నమస్తే హైదరాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంఅభాసుపాలు అయింది. తహసిల్దార్ వి.లావణ్య, గృహనిర్మాణ శాఖ ఏఈ,ఇరిగినేషన్ సిబ్బంది మాత్రమే సోమవారం కార్యక్రమానికి హాజరయ్యారు. ఎంపీడీవో, వ్యవసాయ, వైద్య, ఐసిడిఎస్, వెలుగు, ఆర్టీసీ, పశు, విద్యుత్తు, ఎక్సైజ్, ఉపాధి, తదితర శాఖ అధికారులు గైర్హాజరయ్యారు. విధులకు డుమ్మా కొడుతున్న అధికారులపై చర్యలను తీసుకున్న దాఖలు లేవు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి విధులకు గైరహాజరు అవుతున్న అధికారులపై చర్యలను తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# శిఖరం నిర్మాణ శంకుస్థాపన ఘనంగా ప్రారంభం



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి)** :కూకట్ పల్లి దీనబంధు కాలనీలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గుడి గోపుర నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ప్రముఖ యాగ్నికులు శ్రీహరి ఆచార్యుల చేతుల మీదుగా వేదమంత్రోచ్చారణల నడుమ, శాస్త్రోక్త పద్ధతిలో శంకుస్థాపన కార్య క్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా కాలనీ వాసులు, కాలనీ అధ్యక్షుడు మహేందర్ నాయక్, కోశాధికారి ఆవుల రాజు, గిరి, మోహన్ రావు, వెంకటేశ్వర శెట్టి, బాలు, వెంకటయ్య, గణేష్, బసవరాజు, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు. స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శంకుస్థాపన వేడుకలను విజయవంతం చేశారు. గోపుర నిర్మాణ ప్రారంభం భక్తులకు ఆనందాన్ని కలిగించిందని, ఆలయ అభివృద్ధికి అందరూ సహకరించాలనే అభిప్రాయం వ్యక్తమైంది.

## విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరుకోగలం

# వస్కుల ప్రవీణ్ కుమార్



**కాజీపేట ఆగస్టు 18 నమస్తే హైదరాబాద్** కాజిపేట్ మండలం మడికొండ గ్రామంలో అంబేద్కర్ విజ్ఞాన మందిరం ఎస్సీ కాలనీలో, డాన్ బో నవజీవన్ సోషల్ నెట్వర్క్ సహకారంతో, బహుజన సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా ఇన్చార్జి వస్కుల ప్రవీణ్ కుమార్ (ట్యూషన్ సెంటర్ కోఆర్డినేటర్) ఆధ్వర్యంలో, నూతనంగా సాయంత్రకాల ట్యూషన్ ప్రారంభించడం జరిగింది. ఈ ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా ఫాదర్ తామస్, మడికొండ పిఎస్ హెడ్ కానిస్టేబుల్ జయరాజు, ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రతిరోజు సాయంత్రం 5:30 నుండి 7:30 వరకు నర్సరీ నుండి పదవ తరగతి వరకు ఉచితంగా విద్య బోధించబడతాయని తెలిపారు తల్లిదండ్రులు గ్రహించి పిల్లలను ప్రోత్సహించి పంపాలని తెలిపారు. పేద మధ్యతరగతి కుటుంబాలు విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో, జాంబవ సంఘ కుల పెద్దలు, ఆయా పార్టీ నాయకులు మరియు టీచర్స్ విద్యార్థులు యువకులు పాల్గొన్నారు.

# నేడు రామంతపూర్ బంద్ ను విజయవంతం చేయండి

### ం మల్కాజ్గిరి పార్లమెంటరీ బి ఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జి రాగిడి లక్ష్మారెడ్డి

**ఉప్పల్, ఆగస్టు 18 ( నమస్తే హైదరాబాద్):** రామంతపూర్‌లో నిన్న శ్రీకృష్ణని శోభాయాత్రలో జరిగిన విషాద ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయల ఎక్స్గ్రేషియా ప్రభుత్వ ఉద్యోగ కల్పించాలని డిమాండ్ చేస్తూ 19 వ తేదీ మంగళవారం బిఆర్ఎస్ పార్టీ రామంతపూర్ బంద్ కు పిలుపునిచ్చింది. ఆ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంటరీ ఇంచార్జి రాగిడి లక్ష్మారెడ్డి సోమవారం బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ ఘటన పూర్తిగా విద్యుత్ శాఖ నిర్లక్ష్యం వలన జరిగిందని స్పష్టంగా అర్ధం అవుతోందని, నిరపరాధుల ప్రాణాలు బలైపోవడం తీవ్ర విచారకరమైన సంఘటన అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కృష్ణ యాదవ్, సురేష్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, రుద్ర వికాస్, రాజేందర్ రెడ్డి కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కాక్షించారు .ప్రభుత్వం వెంటనే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రతి బాధిత కుటుంబానికి రూ.1 కోటి ఎక్స్గ్రేషియా, ఒక కుటుంబ సభ్యునికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని బలంగా డిమాండ్ చేస్తున్నాను. అలాగే ప్రభుత్వం విషాద ఘటనపై పూర్తి బాధ్యత వహించాలని బాధిత కుటుంబాలతో రామంతపూర్ ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. నిర్లక్ష్యానికి నిరసనగా గురువారం రామంతపూర్ బంద్ విజయవంతం చేయాలని ప్రజలు, వ్యాపారవేత్తలు, దుకాణదారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# రామంతాపూర్ బాధితులకు ఎక్స్ గ్రేషియా

### -సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి విషయాన్ని తీసుకెళ్లిన పరమేశ్వర్ రెడ్డి

### -బాధిత కుటుంబాలను పరామర్శించి రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించిన మంత్రి శ్రీధర్ బాబు







**ఉప్పల్, ఆగస్టు 18 ( నమస్తే హైదరాబాద్ ):**రామంతాపూర్ బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది. ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున పరిహారం ఇవ్వనున్నట్లుగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. రామంతాపూర్ లో కరెంట్ షాక్ ఘటనలో ఐదుగురు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బాధితులకు న్యాయం చేయాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే మంత్రి శ్రీధర్ బాబు స్పందించి బాధిత కుటుంబాలను పరమేశ్వర్ రెడ్డి,బొంతు శ్రీదేవితో కలిసి పరామర్శించారు. ఈ మేరకు మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 5 లక్షల ఎక్స్రేషియా ప్రభుత్వం తరుపున నుంచి ప్రకటించారు. ఈ ఘటనలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత అధికారులకు మంత్రి శ్రీధర్ బాబు సూచించారు.ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేసి సమగ్ర నివేదిక ఇవ్వాలని జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా కలెక్టర్ కు మంత్రి ఆదేశించారు. ఇదే కాకుండా ప్రమాదానికి కారణమైన విద్యుత్ తీగలను తక్షణమే తొలగించాలని సంబంధిత విభాగాల అధికారులకు సూచించారు.

# కృష్ణ యాదవ్ అంతిమ యాత్రలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, ఆగస్టు 18 ( నమస్తే హైదరాబాద్):** రామంతాపూర్ ఘటనలో మృతి చెందిన కృష్ణ యాదవ్ కుటుంబాన్ని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. రామంతాపూర్ ఓల్డ్ విలేజ్ లోని కృష్ణ యాదవ్ నివాసానికి పరమేశ్వర్ రెడ్డి చేరుకున్నారు. అనంతరం వారి బంధు మిత్రులతో కలిసి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

# మియాపూర్ లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

## నివాళులు అర్పించిన ఎమ్మెల్యే గాంధీ

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలు శేరిలింగంపల్లి గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మియాపూర్ ఆల్విన్ కాలనీ పాపన్న చౌరస్తాలోని సర్దార్ సర్వాయి పాపన్న కాంస్య విగ్రహానికి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ,మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, గౌడ సంఘం సభ్యులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పిచారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ మూడున్నర శతాబ్దాల క్రితమే సబ్బండ వర్గాలు ఏకం చేసిన విప్లవ వీరుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు.సబ్బండ వర్గాలకు రాజ్యాధికారం కావాలని పోరాడిన యోధుడు బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు.రాజకీయ, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందన్నారు.ప్రతి ఒక్కరు బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అడుగు జాడల్లోనే నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి శేరిలింగంపల్లి గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు దొంతి లక్ష్మీ నారాయణ గౌడ్ ,ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ గౌడ్ , యూత్ కమిటీ అధ్యక్షుడు బాలింగ్ గౌతమ్ గౌడ్,నాయకులు కరుణాకర్ గౌడ్, ఓం ప్రకాష్ గౌడ్, నాగేశ్వర్ గౌడ్, సురేష్ గౌడ్, రాములు గౌడ్, యాదగిరి గౌడ్,దాత్రి నాథ్ గౌడ్, వెంకటేష్ గౌడ్ అనిల్ కుమార్ గౌడ్



,మురళి, ఏకాంత్ గౌడ్, చింత కింది రవీందర్, శ్రీనివాస్ గౌడ్, సతీష్ గౌడ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, విద్య కల్పన ,సత్తార్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి రక్తదాన శిబిరాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున రక్తదానం చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రక్తదాన కార్యక్రమం నిర్వహించినందుకు చాలా సంతోషకరమన్నారు. ప్రజాసేవలో మరింత కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు, పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. ప్రతి కార్యకర్త నాయకులను కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా పేద ప్రజల కోసం అండగా ఉంటుందని అన్నారు. ప్రజాపాలన అంటేనే ప్రజలకు సేవ చేసే పాలనని అన్నారు. ఈ కార్యక్రమంలో, మండల వైద్యాధికారి రవితేజ. డాక్టర్ మనోజ్ కుమార్. డాక్టర్ వెంకటలక్ష్మి. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, కొడకండ్ల మార్కెట్ చైర్మన్ నల్ల అండాలు, మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, మాజీ సర్పంచ్ రెడ్డి రాజుల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ, పాలకుర్తి నియోజకవర్గం యూత్ అధ్యక్షులు సురేష్, వడపల్లి రవి,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థులను గెలిపించుకుంటాం పెద్ది కృష్ణమూర్తి గౌడ్



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండల కేంద్రంలోని పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం జెండా మోసిన కార్యకర్తలను ఇబ్బంది పెడితే సహించేది లేదని అన్నారు. గతంలో బిఆర్ఎస్ పార్టీని ఎదిరించి పాలకుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అధికారం తెచ్చామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి ఎందుకు నన్ను సస్పెండ్ చేశారు ఇంతవరకు సమాధానం చెప్పలేదని అన్నారు. జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో 32 గ్రామ సర్పంచ్లను. 12 ఎంపీటీసీలను జెడ్పిటిసి లను ఇండిపెండెంట్ లను గెలిపించుకుంటామని అన్నారు. వాన కొండయ్య గుట్ట అభివృద్ధికి కోటి రూపాయలు మంజూరు చేయించారని చెపుతున్నారు. అలాంటప్పుడు వాన కొండయ్య గుట్ట పైన నాకు నోటీసులు ఇవ్వడం ఎంతవరకు కరెక్టు అని కాంగ్రెస్ పార్టీని నిలదీస్తున్నామని అన్నారు. నన్ను నమ్ముకున్న కార్యకర్తలను నాయకులను కోసం ఎంతవరకైనా పోరాటం చేస్తానని అన్నారు, రానున్న రోజుల్లో రెండు మూడు వేల మందితో భారీ బహిరంగ సభ పెట్టబోతున్నానని అన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అక్రమ ఇసుక అడ్డుకున్నందుకు మాపై కేసులు పెట్టారని ఆ కేసులకు కూడా భయపడలేదని అన్నారు, ఒకవేళ అధిష్టానం మళ్లీ నన్ను కాంగ్రెస్ లో తీసుకుంటే పార్టీ బలోపేతం కోసం పనిచేస్తానని తెలిపారు, కార్యక్రమంలో, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షుడు ప్రకాష్, మహేందర్, తోటకూరి రమేష్, గొడిశాల శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ద్వాపరయుగం శ్రీకృష్ణుని సేవలో బి.జే.పీ.కృష్ణుడు శ్రీకృష్ణ జన్మాష్టమి





**నమస్తే హైదరాబాద్ :** ఏలూరుజిల్లా ముదినేపల్లి:: ద్వాపరయుగం శ్రీకృష్ణుని సేవలో బి.జే.పీ.కృష్ణుడు శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భముగా ఏలూరు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ ముఖ్య అతిథిగా ముదినేపల్లిలోని భక్తులు నిర్వహిస్తున్న జన్మాష్టమి వేడుకలలో పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించి శ్రీకృష్ణ భగవానుడి పూజా కార్యక్రమం లో పాల్గొని, చిన్నారులు శ్రీకృష్ణుని,గోపికల నృత్యప్రదర్శనని తిలకించి,చిన్నారులకి దుష్ట శిక్షణా,శిష్ట రక్షణ చేసిన శ్రీకృష్ణ భగవానుడి లీలలు గురించి ధర్మాన్ని రక్షించడానికి భగవంతుడే భూలోకానికి వచ్చి ధర్మ మార్గంలో మనల్ని నడిపించటానికి మార్గదర్శకులు గాను, భాగవతం, మహాభారతం,భగవతగీత, లను చదువుకొని, ధర్మాన్ని రక్షిస్తూ,లోకములో ఉన్నతవంతులు గా శ్రీకృష్ణ పరమాత్ముని అసిస్సులతో వర్ధిల్లాలని అందరూ కలిసి ఇలాంటి వేడుకలు నిర్వహించాలని,మరుగున పడిపోతున్న సంస్కృతి ,సంప్రదాయాలుని నిలపాలని కోరారు చిన్నారులను అలంకరించి,ప్రోత్సాహించిన,తల్లిదండ్రులకు,కార్యక్రమాన్ని నిర్వహించిన కమిటీ,యాజమాన్య కమిటీకి ధన్యవాదాలు తెలియచేసారు తనవంతుగా అధ్యాత్మిక కోసం కార్యక్రమాలు నిర్వహించినచొ సేవగా తగిన సహాయం అందిస్తామన్నారు

# శ్రీశైలం జలవిద్యుత్ కేంద్రంలో ప్రకాశం ఇంజనీరింగ్ విద్యార్థుల ప్రత్యక్ష అనుభవ యాత్ర




**నమస్తే హైదరాబాద్ :** ఆగస్టు 14న ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ( విభాగం విద్యార్థులు శ్రీశైలానికి పరిశ్రమా దర్శనంగా వెళ్లారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక ఇంటరాక్షన్ సెషన్లో విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. శ్రీశైలం హైడల్ ప్లాంట్ జెన్కో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ చంద్రశేఖర్ సూచనలతో, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, టెక్నీషియన్ ఫిరోజ్ ఆధ్వర్యంలో విద్యుత్ ఉత్పత్తి ప్రక్రియను ప్రత్యక్షంగా వీక్షించి, టర్బైన్ల గర్జనలు, నియంత్రణ గదుల ఆధునిక పరికరాలు తమలో విపరీతమైన ఆసక్తిని కలిగించాయని విద్యార్థులు తెలిపారు. అనంతరం మల్లికార్జున స్వామి, బ్రహ్మరాంబిక అమ్మవారిని దర్శించుకోవడం ఆధ్యాత్మిక స్ఫూర్తిని అందించిందని చెప్పారు.కళాశాల కరస్పాండెంట్ డా. కె. విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ%-% "మా సంస్థలో పుస్తక పాఠాలతో పాటు ప్రత్యక్ష అనుభవానికి ప్రాధాన్యం ఇస్తున్నాం. పరిశ్రమా దర్శనాలు విద్యార్థుల్లో కొత్త ఆలోచనలను, సృజనాత్మక దృక్పథాన్ని పెంచుతాయి. ఇలాంటి అవకాశాలను ప్రతి ఒక్కరూ గట్టిగా పట్టుకోవాలి" అని సూచించారు.ప్రిన్సిపాల్ డా. సీ.హెచ్. రవి కుమార్ మాట్లాడుతూ%-% "రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా విద్యుత్ సంస్థల్లో నియామకాలు చేపట్టబోతోంది. ట్రాన్స్కో, జెన్కో, డిస్కాంలలో ఉద్యోగాలు త్వరలో భర్తీ కానున్నాయి. ఇది ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు శుభవార్త. మీరు ఈ అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే పోటీ పరీక్షలకు సిద్ధంగా ఉండాలి. మా కళాశాల తరపున జరుగుతున్న పరిశ్రమా దర్శనాలు మీలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి" అని ప్రేరణనిచ్చారు. ఈ సందర్శన యాత్రలో విద్యార్థులకు వైస్ ప్రిన్సిపాల్ వి.హరి బాబు, అకడమిక్ ఇన్చార్జ్ ఎస్.ఎన్. మీరవలి, విభాగాధిపతి డా. మీరా షరీఫ్, అధ్యాపకులు డా. షేక్ ఆరీఫ్, మస్తాన్ రూప, పి.ఏడుకొండలు, ఐ.శ్రీదేవి, షేక్ మస్తాన్ వలి, చందన అండగా నిలిచారు. పరిశ్రమా దర్శనం విద్యార్థుల భవిష్యత్తు లక్ష్యాలను మరింత స్పష్టంగా చేసి, ప్రభుత్వ రంగంలో ఉద్యోగాల సాధనకు ఉత్సాహాన్ని కలిగించింది.

# సీపీ రాధాకృష్ణన్.. క్రమశిక్షణ, పట్టుదలకు మారుపేరు

న్యూఢిల్లీ, ఆగస్టు18 ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపికైన సీపీ రాధాకృష్ణన్ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ న్యూఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపికైనందుకు టీడీపీ తరపున శుభాకాంక్షలు తెలిపారు. మహారాష్ట్రతో పాటు పలు రాష్ట్రాలకు గవర్నర్గా పనిచేసిన అనుభవం రాబోయే రోజుల్లో దేశానికి సమర్థవంతమైన సేవలు అందించడానికి ఉపకరిస్తోందని పేర్కొన్నారు. క్రమశిక్షణ, పట్టుదలకు మారుపేరైన రాధాకృష్ణన్ తమలాంటి కొత్తతరానికి ఆదర్శంగా నిలుస్తారని ప్రశంసలు కురిపించారు. సీఎం నారా చంద్రబాబు నాయుడుతో తన పరిచయాన్ని లోకేశ్తో సీపీ రాధాకృష్ణన్ పంచుకున్నారు. కాగా, ఈనెల 20వ తేదీన ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయనున్నారు సీపీ రాధాకృష్ణన్. ఎల్లుండి(బుధవారం) ఉదయం 11గంటలకు నామినేషన్ దాఖలు చేయనున్నారు రాధాకృష్ణన్. నామినేషన్ కార్యక్రమానికి ఎన్డీఏ పార్టీల పార్లమెంటరీ పార్టీ నేతలు, ఉభయ సభల పక్ష నేతలు, ముఖ్యనేతలు హాజరుకానున్నారు. మరోవైపు.. కేంద్ర షిప్పింగ్, ఓడరేవులు, జల రవాణా శాఖల మంత్రి సర్బానంద సోనవాల్తో మంత్రి నారా లోకేష్ ఢిల్లీలో భేటీ అయ్యారు. ఈ భేటీకి సంబంధించిన విషయాలను మీడియాకు లోకేష్ వెల్లడించారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్లో కీలకమైన మారిటైమ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, పోర్టుల ఆధారిత అభివృద్ధి, జలరవాణా ప్రాజెక్టులకు సహకారం అందించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం కింద హామీ ఇచ్చిన దుగ్గిరాజపట్నం ఓడరేవును వేగవంతం చేయాలని సూచించారు. దుగరాజపట్నం నౌకానిర్మాణం, ఓడరేవు క్లస్టర్ అభివృద్ధి కోసం గుర్తించారని అన్నారు. అక్కడ ప్రధాన ఓడరేవుతోపాటు రెండు వేల ఎకరాల్లో రూ.3,500 కోట్ల పెట్టుబడితో నౌకా నిర్మాణం, మరమ్మతు కేంద్రం నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు మంత్రి నారా లోకేష్.

# బీజేపీ రాష్ట్ర కమిటీపై తర్జనభర్జన



బీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా రాంచర్రావు నియామకమై నెల రోజులు గడుస్తున్నా.. రాష్ట్ర కమిటీ ఏర్పాటుపై తర్జన భర్జనలు ఇంకా సాగుతూనే ఉన్నాయి. పార్టీ అగ్ర నేతల ఆదేశాల మేరకు ఒక్కో పోస్టుకు మూడు నుంచి ఆరు పేర్లను సూచిస్తూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్కు రాంచందర్రావు ఓ జాబితాను సమర్పించినట్లు తెలిసింది. అయితే, తమను సంప్రదించకుండానే ఆ జాబితాను రూపొందించారంటూ ఎంపీలు ఈటల రాజేందర్, రఘునందన్ రావు, డీకే అరుణ, అర్వింద్ తదితరులు ఫిర్యాదు చేయడంతో.. నియామక ప్రక్రియకు తాత్కాలికంగా బ్రేక్ పడినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో పాత, కొత్త అన్న తేడా లేకుండా అందరినీ కలుపుకొనిపోయే వారికి పదవులు ఇవ్వాలని, అన్నివర్గాలకు ప్రాతినిధ్యం దక్కేలా చూడాలని పార్టీ అగ్రనేతలు భావిస్తున్నట్లు తెలిసింది.కిషన్ రెడ్డి, బండి సంజయ్తోపాటు ఇతర నేతల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని భావిస్తున్నట్లు సమాచారం. జాబితాకు సంబంధించి పార్టీ ఎంపీలతో అమిత్షా చర్చించనున్నారని, ఆయా ప్రతిపాదనలను పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయం వెలువడే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. వచ్చే వారం రాంచందర్రావు ఢిల్లీ వచ్చిన తర్వాత జాబితా ఖరారయ్యే అవకాశాలున్నట్లు చెబుతున్నాయి. రాష్ట్ర కమిటీలో ముగ్గురు లేదా నలుగురు ప్రధాన కార్యదర్శులు, ఆరుగురు లేదా ఎనిమిది మంది ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారి, మీడియా ఇన్చార్జి, ఐటీ ఇన్చార్జి ఉండే అవకాశం ఉంది.

# డివిజన్ లో సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి : ఎమ్మెల్యే గాంధీ



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** ప్రజల సమస్యలు పరిష్కరించి వారికి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు.సోమవారం చందానగర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ కాలనీలో కాలనీ వాసులతో కలిసి అవుట్ లెట్ సమస్యను జలమండలి అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఔట్ లెట్ సమస్యకు శాశ్వత పరిష్కారం త్వరలోనే చూపుతామని, ఔట్ లెట్ సరిగ్గా లేకపోవడం వలన,కుంచించుకుపోవడం తో కాలనీ లో మురుగు సమస్య తీవ్రమైంది అన్నారు. కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తెలిపారు.. శాశ్వత పరిష్కారంగా ఔట్ లెట్ సమస్యను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, డీజీఎం నారాయణ, మేనేజర్లు సునీత, శిరీష వర్క్ ఇన్స్పెక్టర్ కిష్టప్ప నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా వంగూరి సందీప్



**నాగారం, నమస్తే హైదరాబాద్:(ఆగష్టు 18)** మండల పరిధిలోని ఈటూరు గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ అధ్యక్షుడిగా వంగూరి సందీప్, గౌరవ అధ్యక్షుడిగా పేరాల సోమయ్య, ఉపాధ్యక్షుడిగా పోలేపాక అంజి, ప్రధాన కార్యదర్శిగా పేరాల వెంకటేష్, కోశాధికారిగా వంగూరి శశికుమార్, సాంస్కృతిక కార్యదర్శిగా పేరాల గౌతమ్, క్రీడల కార్యదర్శిగా బోడ లోకేష్, కార్యవర్గ సభ్యుడిగా వంగూరి శివతో పాటు మరికొంత మందిని ఏకగ్రీంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు వంగూరి సందీప్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన యూత్ సభ్యులకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పేరాల కష్ణకుమార్, పేరాల వెంకటేష్, నాగిళ్ల కాశీం, వంగూరి అనిల్, ఎల్లి సైదులు, బోడ నరేష్, ఎల్లి అనిల్, యల బిక్షం, బోడ రాకేష్, మహంకాళి గణేష్, పేరాల గోపి తదితరులు పాల్గొన్నారు.

# ముదినేపల్లిలో ఘనంగా ఏ.పీ.యూ.డబ్ల్యూ.జే. 69వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు




**నమస్తే హైదరాబాద్ :** ముదినేపల్లిలో ఘనంగా ఏ.పీ.యూ.డబ్ల్యూ.జే. 69వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఏపీయూడబ్ల్యూజే నిరంతరం కృషి చేస్తుందని సీనియర్ జర్నలిస్ట్ గుడివాడ నాగమల్లేశ్వరరావు అన్నారు. ఏపీయూడబ్ల్యూజే 69వ ఆవిర్భావ దినోత్సవాన్ని ముదినేపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదినేపల్లి ప్రెస్ క్లబ్ ఐక్యతతో స్థానిక సమస్యలపై పోరాడిందని ఇందుకు యూనియన్ జిల్లా, రాష్ట్ర నాయకత్వం దన్నుగా నిలిచిందన్నారు. రానున్న దినాల్లో సామాజిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. తనకు ప్రెస్ క్లబ్ చేసిన సన్మానానికి కృతజ్ఞతలు తెలిపారు. తొలుత ఎంపీడీవో కార్యాలయ సమీపంలోని ఏపీయూడబ్ల్యూజే స్తూపంపై జెండాను ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చిలుకలపల్లి నాగరాజు ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. సీనియర్ జర్నలిస్ట్ గుడివాడ నాగమల్లేశ్వరరావును ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చిలకలపల్లి నాగరాజు , ఏపీయూడబ్ల్యుజే జిల్లా కార్యవర్గ సభ్యులు వి విజయకుమార్ , సభ్యులు జి చంద్రశేఖర్ , బి.బి.వి. నరసింహారావు (భుజంగం), సభ్యులు ఘనంగా దుశ్యాలవాతో పూలమాలలతో సన్మానించారు.

# అర్హత గల ఏ ఒక్కరి దివ్యాంగుల పెన్షన్ కూటమి ప్రభుత్వం తొలగించదు




**నమస్తే హైదరాబాద్ :** అర్హత గల ఏ ఒక్కరి దివ్యాంగుల పెన్షన్ కూటమి ప్రభుత్వం తొలగించదు
%-% టిడిపి విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి వేంపాటి ప్రవీణ్.

రాష్ట్రంలో దివ్యాంగుల పెన్షన్లు తొలగిస్తున్నారని వైఎస్సార్‌సీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తు,అర్హత గల ఏ ఒక్క దివ్యాంగుడికి చెందిన పెన్షన్ నిలిపివేయబోమని టీడీపీ రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల ప్రధాన కార్యదర్శి వేంపాటే ప్రవీణ్ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

2019%-%24లో వైఎస్సార్‌సీపీ పాలనలో అనర్హులు దొంగ సర్టిఫికెట్లతో పెన్షన్లు పొందారని ఆయన ఆరోపించారు.ఆ ఫిర్యాదుల ఆధారంగా 2025 జనవరి నుంచి జూలై వరకు ప్రభుత్వం పెన్షన్ల వెరిఫికేషన్ చేపట్టిందని,వెరిఫికేషన్‌లో 85% కంటే తక్కువ అంగవైకల్యం ఉన్నవారికి రూ.15,000 పెన్షన్ స్థానంలో రూ.6,000 చెల్లిస్తున్నట్లు,40% కంటే తక్కువ అంగవైకల్యం ఉన్నవారికి దివ్యాంగుల పెన్షన్ నిలిపివేసి,60 ఏళ్లు దాటినవారికి రూ.4,000 వృద్ధాప్య పెన్షన్ కేటాయిస్తున్నట్లు వివరించారు.

రీ-వెరిఫికేషన్‌లో అర్హత నిర్ధారించబడితే మళ్లీ పెన్షన్ పునరుద్ధరించుకునే అవకాశం ఉంటుందన్నారు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రతిఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు.భాదితులు ఎవ్వరికైనా నిజంగా,నిజాయితీగా తగిన అదారాలతో ఫింక్షన్ రానీయేడల నాకు తెలియపర్చినచో పెన్షన్ను ఇప్పించటానికి పెన్షన్ ఇప్పించడానికి అధికారులకి తెలియచేసి ప్రభుత్వము దృష్టికి తీసుకువెళ్లి ఫింక్షన్ ఇప్పంచగలనని మీడియా ద్వారా తెలియపర్చారు

# నిర్మాత చిన్నారావును సెన్సార్ బోర్డు చైర్మన్గా నియమించాలి



**నమస్తే హైదరాబాద్ :** భారతీయ హిందుస్థాన్ జనతా పార్టీ వ్యవస్థాపకులు అధ్యక్షులు రేపల్లె ఎమ్మెల్యే మంత్రి అనగాని సత్యప్రసాద్ కు సన్నిహితులు బాపట్ల జిల్లాకు చెందిన గొర్రె ముచ్చు చిన్నారావును సినీ సెన్సార్ బోర్డ్ చైర్మన్గా నియమించాలని దీనికి ఎమ్మెల్యే అనగాని కూడా కృషి చేయాలని భారతీయ హిందుస్థాన్ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు కార్యకర్తలు కళాకారులు నిర్మాతలు తదితరులు అంటున్నారు ఎమ్మెల్యే అనగాని ద్వారా కూటమికి మద్దతు ఇచ్చిన భారతీయ హిందుస్థాన్ జాతీయ పార్టీ అధ్యక్షులు చిన్నారావు నామినేటెడ్ పదవుల్లో స్థానం కల్పించాలని రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కార్యకర్తలు నాయకులు అంటున్నారు అనగాని సత్యప్రసాద్ గారి ద్వారా కూటమి పార్టీకి చేరువైన మేము చంద్రబాబు గారికి పవన్ కళ్యాణ్ గారికి లోకేష్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని చిన్నారావు అన్నారు

# పందులకు నివాసంగా ఏర్పడుతున్న ఏం.అర్.ఓ.కార్యాలయ ప్రాంగణం





**నమస్తే హైదరాబాద్ :** పందులకు నివాసంగా ఏర్పడుతున్న ఏం.అర్.ఓ.కార్యాలయ ప్రాంగణం ముదినేపల్లి మండల తాసీల్దార్ కార్యాలయం ఆవరణలో గత కొంత కాలముగా కార్యాలయ ప్రాంగణములో శిధిలమైన పాత కార్యాలయం చుట్టూ మొక్కలు పెరిగి గుబురుగా ఉండుటచేత ప్రతిరోజు పందులుకి నివాసాలుగా మారి నా కూడా పట్టించుకోకుండా వున్న వైనం,ముదినేపల్లి లో ఏం.అర్.ఓ. కార్యాలయం ఆవరణలో గల గృహ నిర్మాణ కార్యాలయం,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యాలయం,ఏం.ఈ.ఓ.కార్యాలయం,వ్యవసాయ శాఖ కార్యాలయం, ఏం.పీ.డీ.ఓ.కార్యాలయంలలో నిత్యము మండలంలోని ని వివిధ శాఖల అధికారులు అయా కార్యాలయాలకు వస్తూ , చూస్తూండి కూడా, మండలంలోని వివిధ గ్రామాల నుండి ప్రజల వారి వారి కార్యాలయ పనులకు వస్తుండటంతొ,పందులు పిల్లలని చేసి ఆవరణలో తిరుగుతున్నాయని, కార్యాలయాలకు వస్తున్న ప్రజలు భయ బ్రాంతులకు గురి అవుతున్నామని వాపోతున్నారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

# అనారోగ్యంతో వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు మృతి

**నమస్తే హైదరాబాద్ :** అమరావతి సబ్ డివిజన్ పెదకూరపాడు సెక్షన్ ఆఫీసు నందు వర్క్ ఇన్స్పెక్టర్ గా పని చేయుచున్న అన్నవరపు శ్రీనివాసరావు సోమవారం ఉదయం 9 గంటలకు ఆయన అమరావతిలోని ఆయన స్వగృహంలో కన్నుమూశారు ఆయన భౌతికాయానికి పెదకూరపాడు మండల నీటిపారుదల శాఖ సిబ్బంది నివాళు లర్పించారు వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు



# ముదినేపల్లిలో జాతీ పిత మహాత్మాగాంధీ బసచేసిన బంగ్లా కాలాగర్భంలో కలసిపోయి పందులకు నివాసం పై వాపోతున్న ప్రజలు





**నమస్తే హైదరాబాద్ :** ముదినేపల్లిలో జాతీ పిత మహాత్మాగాంధీ బసచేసిన బంగ్లా కాలాగర్భంలో కలసిపోయి పందులకు నివాసం పై వాపోతున్న ప్రజలు భారతదేశం స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ పరిపాలన బానిస చెర నుండి దేశప్రజలకు విముక్తి కల్పించాలనే సంకల్పముతో కుల,మతాలకు అతీతంగా దేశప్రజలందరితో కలిసి గ్రామ,గ్రామమాల మీదగా శాంతియుతంగా ఉప్పు సత్యాగ్రహం చేస్తూ,నాడు ముదినేపల్లి లో బ్రిటీష్ వాళ్ళుచే నిర్మించిన విశ్రాంతి బంగ్లాలో సత్యాగ్రహ సమయంలో రాత్రి బస చేసిన భవనం, కొన్ని సంవత్సరాలు మండల కార్యాలయం గా విధులు నిర్వహించిన నాటి గుర్తుగా గాంధీజి బసచేసిన భవనం నేడు శిథిలమై పెద్ద,పెద్ద,వృక్షంల చేత గుబురు పొదల చేత దట్టంగా పెరిగి పందులకు నివాసాలకు నిలయంగా మారిందని, నాటి బస భవన ప్రాంగణములోనే ప్రస్తుత ముదినేపల్లి తాసిల్దారు కార్యాలయం ఉందని, గత కొన్నేళ్ళుగా పాడుబడిన బస భవనం, జాతిపిత గాంధీజీ బస చేసిన భవనం మరుగున పడుతూన్న కూడా అధికారులు పట్టించుకోక పోవుట చేత గతంలో పలు,పలు సార్లు ఏలూరు జిల్లా బి.జే.పి.పార్టీ ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ అధ్యర్యములో మండల అధ్యక్షురాలు సత్యవోలు నాగలక్ష్మి అధ్యక్షతన బి.జే.పీ.కుటుంబ సభ్యులతో కలసి ర్యాలీలు నిర్వహించి బస భవనఅభివృద్ధికి కృషి చేసి తగిన చర్యలు తీసుకోవాలని అనేక పర్యాయాలు అప్పటి అధికారులుకి పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చారని, నేటికీ తగినచర్యలు తీసుకోలేదని మండలం లోని ప్రజలు,గాంధేయ వాదులు వాపోతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి ముదినేపల్లి లోని విశ్రాంతి భవనాన్ని బాగుచేయటానికి ప్రభుత్వానికి తెలియచేసి జాతిపిత గాంధీజి పేరుపై నిర్మించాలని, వున్న స్థలాన్ని గాంధీజీ స్మృతీవనంగా తీర్చిదిద్దాలని,రాబోవు భావి తర,తరాల ప్రజలకు తెలియచేయాలని, భావితరాల విద్యార్థి దశలో వున్న చిన్నారులకు వారాంతరపు సెలవల్లో విహార యాత్ర కోసం మండలంలోనే గాందిజి గుర్తుగా పార్క్ ని నిర్మించాలని, ముదినేపల్లిని చరిత్ర పుటల్లో భాగస్వామ్యం కోసం అధికారులు,ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

# సైడ్ కాలవలు లేక రోడ్డుమీద మురుగునీరు



**నమస్తే హైదరాబాద్ :** ఎదకూరపాడు మండలం లింగంగుంట్ల గ్రామంలో ఎస్సీ కాలనీలో జోజియా పంపు వద్ద వర్షం పడితే రోడ్డుమీద మురుగునీరు నిలిచి ఉంటుంది కాలనీవాసుల రాకపోకలకు ఇబ్బందిగా మారింది ఆ కాలనీ అంతా దరిదాపు ఆ పంపు నీటిని తాగుతారని ఒకటి రెండు మూడు సార్లు పంచాయతీ సెక్రటరీ దృష్టికి సమస్యను తీసుకెళ్లిన ఫలితం శూన్యమని గ్రామస్తులు ఆదివారం తెలిపారు సైడ్ కాలువలు నిర్మాణం చేపడితే సమస్య తగ్గుముఖం పట్టడానికి అవకాశం ఉందని ప్రజలు అన్నారు సంబంధిత అధికారులు సమస్యపై దృష్టి సారించి పరిష్కరించవలసిందిగా ఆ గ్రామ ప్రజలు కోరారు

# ఒకే ఒక్కరు.....

**నమస్తే హైదరాబాద్ :** స్థానిక మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యాలయంలో సోమవారం ఉదయం 11 గంటల సమయంలో సి ఓ ఒక్కరే విధులకుహాజరయ్యారు. ఏపీఓ, ఈసీ, బి ఎఫ్ టి, టి ఏ లు, సి ఓ లు మొత్తం ఎనిమిది మంది విధులను నిర్వహిస్తున్నారు. సి ఓ మరొకరు సెలవులో ఉన్నారు. ఎంపీడీవో రత్న జ్యోతిని సమస్యను ప్రస్తావించగా సోషల్ ఆడిట్ కార్యక్రమం ఉండటం వలన గ్రామాల్లో గ్రామ సభలు జరుగుతున్నాయని చెప్పారు. సిబ్బంది గ్రామసభలకు విధులకు హాజరవుతున్నారని పేర్కొన్నారు.



# ముంతాజ్ కి పదవి దక్కపోవటం అన్యాయం



**నమస్తే హైదరాబాద్ :** తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలలో పెదకూరపాడు నియోజకవర్గంలో, పెదకూరపాడు మండలంలో, గ్రామంలో యాక్టివ్గా పనిచేసే పెదకూరపాడు గ్రామానికి చెందిన ముస్లిం మైనారిటీ తెలుగుదేశం పార్టీ మహిళ లీడర్ షేక్ ముంతాజ్ కు నామినేటెడ్ పదవుల్లో స్థానం కల్పించకపోవడం అన్యాయమని తెలుగుదేశం పార్టీ మైనార్టీ వర్గాలు కార్యకర్తలు నాయకులు అంటున్నారు ఎన్నో సంవత్సరాలుగా పార్టీని నమ్ముకుని కష్టపడి పని చేసినందుకు సముచిత స్థానం దక్కకపోవడం ఘోరమని తెలిపారు ఇప్పటికైనా మించి పోయింది లేదని మైనారిటీ కోటాలో మంచి పదవి ఇచ్చి గౌరవించాలని తెలిపారు

# రోడ్డు మీదే నిల్వ ఉంటున్న మురుగునీరు



**నమస్తే హైదరాబాద్ :** పెదకూరపాడు మండలం లింగంగుంట్ల గ్రామంలో ఎస్సీ కాలనీలో సైడ్ కాలవలు లేక మురుగు నీరు ఎటు పోలేని స్థితిలో రోడ్డుమీద నిలిచి ఉంటుందని గ్రామస్తులు తెలుపుతున్నారు అనేకమార్లు పంచాయతీ సెక్రెటరీ సమస్యను తీసుకెళ్లిన పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు గ్రామంలోని జోజియా పంపు వద్ద ఎప్పుడు ఈ మురుగునీరు వర్షం పడ్డప్పుడల్లా స్టాక్ ఉండి ఊట ఆ పంపులోనికి కూడా వెళ్లి జనాలకు వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని గ్రామస్తులు వాపోతున్నారు దరిదాపు ఎక్కువ శాతం తాగటానికి ఈ నీళ్లనే వాడతామని గ్రామస్తులు తెలిపారు ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని సమస్యను తీర్చవలసిందిగా కోరుతున్నారు

# వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చడమే లక్ష్యం..



మట్టిని పరిరక్షించడానికి.. దాని క్షీణతను నివారించడానికి ఈషా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, ఆధ్యాత్మిక గురువు సద్గురు ప్రపంచవ్యాప్తంగా సేవ్ సాయిల్ ఉద్యమాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే.. మట్టిని కాపాడండి.. అది మనల్ని కాపాడుతుంది.. అంటూ సద్గురు ఎన్నో సదస్సులు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ.. ప్రజల్లో చైతన్యం తీసుకువస్తున్నారు. ఈ క్రమంలోనే.. సద్గురు నిర్వహిస్తున్న సేవ్ సాయిల్ ఉద్యమం మరో భారీ కార్యక్రమాన్ని నిర్వహించింది. %బా=వీ% ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సహకారంతో.. సద్గురు సేవ్ సాయిల్ ఉద్యమం ఆదివారం (ఆగస్టు 17 ) చెన్నైలోని కట్టంకులత్తూర్‌లోని %బా=వీ% విశ్వవిద్యాలయ ప్రాంగణంలో అగ్రి స్టార్ట్-అప్ ఫెస్టివల్ 2.0 అనే మెగా శిక్షణా సెమినార్‌ను నిర్వహించింది. ఈ గ్రాండ్ ఈవెంట్‌లో వ్యవసాయ ఆధారిత వ్యాపారాలలో ఆశాజనకమైన భవిష్యత్తు కోసం చూస్తున్న రైతులు, గృహిణులు, యువతతో సహా 5,000 మందికి పైగా ప్రజలు పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని లాభదాయకంగా.. స్థిరంగా మార్చడానికి వ్యవస్థాపక నైపుణ్యాలతో పాల్గొనేవారికి సాధికారత కల్పించడంపై ఈ కార్యక్రమం దృష్టి సారించింది. అనుభవజ్ఞులైన అభ్యాసకుల నుండి నేరుగా నేర్చుకోవడానికి మరియు స్థితిస్థాపక వ్యవసాయ వ్యాపారాలను నిర్మించడానికి నిర్దిష్ట చర్యలు తీసుకోవడానికి ఇది అరుదైన అవకాశాన్ని అందించింది. ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం కూడా చేశారు.. దీని వలన వందలాది మంది ఆన్‌లైన్‌లో పాల్గొని సెషన్‌ల నుండి ప్రయోజనం పొందేందుకు వీలు ఏర్పడింది. సేవ్ సాయిల్ మూవ్‌మెంట్ కోఆర్డినేటర్ స్వామి శ్రీముఖ స్వాగత ప్రసంగంతో కార్యక్రమం ప్రారంభమైంది. చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ నరేంద్ర కుమార్, సెంట్రల్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ ఆఫీస్ జాయింట్ డైరెక్టర్ సెల్వం నీరవి వంటి ప్రముఖులు ఈ చొరవ.. శిక్షణా కార్యక్రమాన్ని ప్రశంసించారు.

%బా=వీ% విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ సి. ముత్తమిళ్చెల్వన్, ఔత్సాహిక వ్యవసాయ వ్యవస్థాపకులకు మద్దతు ఇవ్వడంలో సంస్థ నిబద్ధతను హైలైట్ చేశారు. “మా వ్యవస్థాపకుడు డాక్టర్ పారివేందర్ మార్గదర్శకత్వంలో, మేము అచిరపాక్కంలో ఒక వ్యవసాయ శాస్త్ర కళాశాలను నిర్వహిస్తున్నాము. వ్యవసాయ ఆధారిత వ్యాపారాలను ప్రారంభించాలనుకునే వారికి, మేము స్థలం %-% ఆర్థిక సహాయం అందిస్తాము. వారు రెండున్నర సంవత్సరాలు మాతో కలిసి పని చేయవచ్చు, ఈ సమయంలో %బా=వీ% విశ్వవిద్యాలయం అవసరమైన అన్ని సహాయాన్ని అందిస్తుంది.'' అన్నారు..ప్రముఖ పరిశ్రమ నిపుణులలో నాబార్డ్ జనరల్ మేనేజర్ హరి కృష్ణన్ ఒకరు.. ఆయన వ్యవసాయ సంస్థల కోసం సంస్థ ఆర్థిక పథకాల గురించి మాట్లాడారు. “మదురై అగ్రి-బిజినెస్ ఇంక్యుబేషన్ ఫోరం (%హీాదీ×ఖీ%) ద్వారా, దక్షిణ తమిళనాడులోని గ్రామీణ చిన్న తరహా వ్యవసాయ వ్యవస్థాపకులు %-% మహిళలు వినూత్న ఆలోచనలను వ్యాపారాలుగా మార్చడానికి సహాయం చేయడం, పరికరాలను అందించడం, మార్కెటింగ్‌లో సహాయం చేయడం ద్వారా మేము వారికి మద్దతు ఇస్తున్నాము. అదేవిధంగా, నాబ్కిస్సాన్ అభివృద్ధి చెందుతున్న స్టార్టప్‌లకు రుణాలను అందిస్తుంది, అయితే అగ్రి ష్యూర్ పూర్తిగా స్థిరపడిన కంపెనీలకు పెద్ద ఎత్తున నిధులను అందిస్తుంది. నాబార్డ్ %-% ఇషా సేవ్ సాయిల్ ఉద్యమంతో కూడా సహకరిస్తుంది.” అన్నారు.

మధురై థానా ఫుడ్ ప్రొడక్ట్స్ యజమాని ధనలక్ష్మి విఘ్నేష్ మాట్లాడుతూ.. “సంప్రదాయ బియ్యం రకాన్ని ఉపయోగించి మధుమేహ వ్యాధిగ్రస్తుల కోసం మేము ప్రత్యేక పోషకాలు అధికంగా ఉండే పిండిని అభివృద్ధి చేసాము. ఈ పిండితో ప్రారంభించి, మేము ఇప్పుడు 100 కి పైగా ఆహార ఉత్పత్తులను ఉత్పత్తి చేస్తున్నాము. ఆహారాన్ని ఔషధంగా పరిగణించడం మర్చిపోయాము.. మేము ఆ సంప్రదాయాన్ని పునరుద్ధరిస్తున్నాము. మధురైలో ప్రారంభించి, మేము ఇప్పుడు ఎనిమిది దేశాలకు ఎగుమతి చేస్తాము, నెలకు 10 లక్షల ఆదాయం సంపాదిస్తున్నాము.. అంటూ పేర్కొన్నారు.

సి చేంజ్ బిజినెస్ కన్సల్టింగ్ వ్యవస్థాపకుడు ఎం.కె. ఆనంద్ మాట్లాడుతూ.. “ప్రపంచవ్యాప్తంగా, సూక్ష్మ, చిన్న %-% మధ్య తరహా సంస్థలు ఆర్థిక వృద్ధిలో 50% దోహదం చేస్తాయి. భారతదేశంలో, అవి మొత్తం ఉత్పత్తిలో 30% వాటా కలిగి ఉన్నాయి.. ఇది %మీావీజు%లను ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా చేస్తుంది. వ్యాపారాన్ని ప్రారంభించే ముందు, వ్యక్తులు వారి ప్రత్యేక బలాలు, మార్కెట్ విలువ, వ్యాపార వ్యూహాలు, ఆర్థిక వనరులు, నమ్మకమైన ముడి పదార్థాల సరఫరాదారులను గుర్తించడం.. మార్కెటింగ్‌ను పరిగణించాలి. కొత్త వ్యవస్థాపకుల కోసం వారు ఉపయోగించుకోగల 10 కంటే ఎక్కువ ప్రభుత్వ పథకాలు ఉన్నాయి.” అన్నారు.

ఈ సదస్సులో పామ్ ఎరా ఫుడ్స్‌కు చెందిన కన్నన్ హరి, చెన్నైలోని మై హార్వెస్ట్ ఫామ్స్‌కు చెందిన అర్చన స్టాలిన్, పెరియకుళం హార్టికల్చర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు చెందిన వసంతన్ సెల్వం, గ్లోబల్-స్టాండర్డ్ బ్రాండింగ్, ప్యాకేజింగ్‌పై మధురైకి చెందిన ప్యాకేజింగ్ నిపుణుడు అశ్విన్ కుమార్ వంటి వారు.. వారి సలహాలు.. సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విలువ ఆధారిత వ్యవసాయ ఉత్పత్తులు, చిన్న వ్యవసాయ యంత్రాలను విక్రయించే 100 కి పైగా స్టాళ్లతో కూడిన ప్రదర్శన కూడా జరిగింది.

సద్గురు ప్రారంభించిన సేవ్ సాయిల్ ఉద్యమం నేల క్షీణతను ఎదుర్కోవడానికి.. నేల ఆరోగ్యాన్ని పునరుద్ధరించడానికి ఒక ప్రపంచ చొరవ. దీని రైతు-కేంద్రీకృత కార్యక్రమాలు బహుళ-పంటలు, సహజ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహిస్తాయి.. ఇవి నేల సారాన్ని మెరుగుపరుస్తాయి.. నీటి నిలుపుదలని పెంచుతాయి, రసాయనాలపై ఆధారపడటాన్ని తగ్గిస్తాయి.. వాతావరణ స్థితిస్థాపకతను పెంచుతాయి.. ఇంకా ఇది అధిక దిగుబడి, తక్కువ ఖర్చులు, ఎక్కువ లాభదాయకతకు దారితీస్తుంది.

ఈ ఉద్యమం కింద, గత 15 సంవత్సరాలలో 35,000 మందికి పైగా రైతులకు శిక్షణ ఇవ్వబడింది.. 10,000 మందికి పైగా రైతులు విజయవంతంగా సహజ వ్యవసాయానికి మారారు. సెమినార్లు, వర్క్‌షాప్‌ల ద్వారా, ఈ చొరవ రైతులకు మార్కెటింగ్.. వ్యాపారంలో అధికారం ఇస్తుంది. వారు స్వావలంబన కలిగిన వ్యవస్థాపకులుగా అభివృద్ధి చెందడానికి సహాయపడే నైపుణ్యాలను అందిస్తుంది.




# ఖజానా దోపిడీ కేసును ఛేదించిన పోలీసులు




ఈనెల 12న చందానగర్ ఖజానా జ్యువెలరీ దుకాణంలో జరిగిన దోపిడీ కేసును సైబరాబాద్ పోలీసులు ఛేదించారు. బిహార్‌కు చెందిన ఏడుగురు దొంగలు ఈ దోపిడీకి పాల్పడినట్లు గుర్తించారు. 48 గంటల్లోనే ఇద్దరు దొంగలను పట్టుకున్నామని మాదాపూర్ డీసీపీ వినీత్ తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దోపిడీ గురించి తెలియగానే 10 బృందాలుగా ఏర్పడి వేట కొనసాగించామన్నారు. టెక్నికల్, సైంటిఫిక్, హ్యూమన్ ఇంటలిజెన్స్‌తో దోపిడీకి పాల్పడింది బిహార్ ముఠాగా గుర్తించామని తెలిపారు. 24 గంటల్లోనే ఏడుగురు నిందితులను గుర్తించి, 48 గంటల్లోనే ఇద్దరు దొంగలను పుణేలో అరెస్టు చేసినట్లు వెల్లడించారు.రూట్ మ్యాప్ సిద్ధం చేసుకొని రెక్కీ

ఈ ముఠా దోపిడీకి 20 రోజుల ముందే హైదరాబాద్‌కు వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. బతుకుదెరువుకోసం నగరానికి వచ్చిన ఇద్దరు బిహారీలు ఆశీషకుమార్ నానక్‌రామ్‌గూడలో, దీపక్ కుమార్ సాహు జీడిమెట్ల ఆస్‌బెస్టాస్ కాలనీలో ఉంటూ ఓ పరిశ్రమలో పనిచేస్తున్నారు. వివిధ నగరాల్లో దోపిడీలకు పాల్పడుతూ బంగారు ఆభరణాలను దోచేస్తున్న తన ముఠా సభ్యులతో కలిసి హైదరాబాద్‌లో భారీ దోపిడీ చేయాలని పథకం వేశారు. 20 రోజుల క్రితం హైదరాబాద్ చేరుకున్న మరో ఐదుగురు నిందితులు ఆశీష్, దీపక్‌లను కలిశారు. అనంతరం వివిధ ప్రాంతాల్లోని జ్యువెలరీ దుకాణాలను గుర్తించి రెక్కీ చేశారు. చివరకు చందానగర్‌లోని ఖజానా జ్యువెలరీని ఎంచుకున్నారు. ఈ క్రమంలో 2 సెకండ్ హ్యాండ్ పల్సర్ బైక్‌లను కొనుగోలు చేశారు. ఈ నెల 12న ఉదయం 10:30కు చందానగర్‌లోని ఖజానా జ్యువెలరీలోకి 4 తుపాకులతో ప్రవేశించారు. స్ట్రాంగ్ రూమ్ తాళాలివ్వాలని డిప్యూటీ మేనేజర్ సతీషపై కాల్పులు జరిపారు. నిజంగానే తాళాలు మర్చిపోయిన మేనేజర్ ఇంటికి వెళ్లడం, తాళాలు లేకపోవడంతో దుండగులు దుకాణంలో ఉన్న 10 కేజీల వెండిని దోచుకొని బైక్‌లపై పరారయ్యారు. వారిలో ఒక్కరు హెల్మెట్ ధరించగా, మిగతా ఆరుగురూ మాస్క్‌లు ధరించినట్లు పోలీసులు గుర్తించారు. బైక్‌లపై బీదర్ వైపు పారిపోయిన దుండగులు కొద్దిదూరం వెళ్లగానే మాస్క్‌లు తీసేశారు.సవాలుగా తీసుకున్న పోలీసులు దోపిడీ కేసును సవాలుగా తీసుకున్న పోలీసులు సీసీటీవీ కెమెరాల్లో రికార్డయిన టెక్నికల్ ఎవిడెన్స్, ఇతర సాంకేతిక సైంటిఫిక్ ఆధారాలు సేకరించారు. పల్సర్ బైక్‌ల ఆధారంగా విచారణ కొనసాగించారు. చివరకు ఈ దోపిడీకి పాల్పడింది ఆశిషకుమార్, దీపక్ సాహులకు సంబంధించిన ముఠాగా గుర్తించారు. ఆ తర్వాత ఆ ఇద్దరు నిందితులను పుణేలో అరెస్టు చేశారు. మిగిలిన ఐదుగురు దొంగలను గుర్తించామని, వారిని త్వరలోనే అరెస్టు చేస్తామని డీసీపీ వినీత్ పేర్కొన్నారు. కాగా, ఈ ముఠా దేశవ్యాప్తంగా పలు నగరాల్లో దోపిడీలు, హత్యలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ముఠా హైదరాబాద్‌లో మొదటిసారి దోపిడీకి పాల్పడిందన్నారు. క్రిమినల్ హిస్టరీ పరిశీలించాకే ఇతర రాష్ట్రాల వారిని పనిలోకి తీసుకోవాలని కంపెనీల యాజమాన్యాలకు డీసీపీ వినీత్ సూచించారు.

# యాదవుల సంక్షేమానికి కృషి చేస్తా



కళ్యాణ్‌నగర్, ఆగస్టు 17యాదవుల సంక్షేమానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. శనివారం రాత్రి గోదావరిఖని చౌరస్తాలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిం చిన శ్రీకృష్ణాష్టమి వేడుకలకు ఎస్సీ, ఎస్టీ జాతీయ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్‌తో కలిసి కృష్ణున్ని చిత్రపటాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణుడు అందరికి మార్గద ర్శకుడని, ఆయన సూచించిన బాటలో నడవాల న్నారు. వడ్డేపల్లి రాంచందర్ మాట్లాడుతూ కృష్ణుని మార్గంలో నడిచినప్పుడే శాంతి కలుగుతుందని, ఆయన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఎమ్మె ల్యే సతీమణి మనాలీ ఠాకూర్ ఆధ్వర్యంలో మహి ళలు కోలాట నృత్యాన్ని ప్రదర్శించారు. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇస్కాన్ బృం దం ఆధ్వర్యంలో మహిళలు సాంస్కృతిక కార్యక్రమా లను నిర్వహించారు. యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పాతపెల్లి రవి ఆధ్వర్యంలో జరిగిన కార్య క్రమంలో కాల్వ లింగస్వామి, ఏసీపీ మడత రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనా రెడ్డి, మెండె లింగయ్య, మేకల పోషం, ఐలయ్య యాదవ్, చుక్కల శ్రీనివాస్, మధు పాల్గొన్నారు.

# వామ్మో.. మనదేశంలో నాన్ వెజ్ ఎక్కువగా తినే రాష్ట్రం ఏదో తెలిస్తే షాక్ అవుతారు..



మన భారతదేశంలో ఉన్న ఆహార వైవిధ్యం మరే ఇతర దేశంలోనూ లేదు. జాతీయ ఆరోగ్య, కుటుంబ సర్వే ప్రకారం.. దేశ జనాభాలో 15 నుండి 49 సంవత్సరాల వయస్సు గల వారిలో మూడింట రెండు వంతుల మంది ప్రతిరోజూ వారానికి లేదా అప్పుడప్పుడు ఏదో ఒక రూపంలో మాంసాన్ని వినియోగిస్తున్నారు. దేశంలో మాంసాహారుల సంఖ్య నిరంతరం పెరుగుతోందని డేటా చూపిస్తుంది. భారతదేశంలో అత్యధిక సంఖ్యలో మాంసాహారులు ఉన్న 10 రాష్ట్రాలు ఇక్కడ ఉన్నాయి.

10. తెలంగాణ: తెలంగాణలో కేవలం 2.7శాతం మంది మాత్రమే శాఖాహారులు, మిగిలిన 97.3శాతం మంది మాంసాహారులు. కోడి, గేదె మాంసం, మేక మాంసం, చేపలు, గుడ్లు, రొయ్యలు వంటి వంటకాలు ఇక్కడ బాగా ప్రాచుర్యం పొందాయి. తెలంగాణకు చెందిన కారం కూరలు, తందూరీ వంటకాలు ప్రజలకు ఇష్టమైన ఆహారాలు. 9. జార?ండ్: గిరిజనులు ఎక్కువగా నివసించే జార?ండ్‌లో, 97శాతం మంది ప్రజలు మాంసాహారాన్ని ఇష్టపడతారు. చికెన్, మటన్, చేపలతో తయారు చేసిన సాంప్రదాయ వంటకాలు ఇక్కడ చాలా ప్రసిద్ధి చెందాయి. జార?ండ్ ప్రత్యేకత దాని దేశీ రుచి. ఇది ప్రతి ప్లేట్‌లో ప్రతిబింబిస్తుంది. 8. గోవా: అందమైన బీచ్‌లకు ప్రసిద్ధి చెందిన గోవాలో 93.8శాతం జనాభా ఏదో ఒక రూపంలో మాంసాన్ని వినియోగిస్తారు. గోవా మెనూలో గోవా ఫిష్ కర్రీ, చికెన్ కేఫ్రియల్, చికెన్ షకుటి, పోర్క్ సోర్పోటెల్, ఫీజోవాడా వంటి రుచికరమైన వంటకాలు ఉన్నాయి. సముద్ర ఆహార ప్రియులకు గోవా ఒక స్వర్గం లాంటిది.

7. త్రిపుర: త్రిపురలో దాదాపు 95 శాతం మంది ప్రజలు మాంసాహారాన్ని ఇష్టపడతారు. రాష్ట్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం, ఇక్కడ చికెన్, చేపల వంటకాలను చాలా ఉత్సాహంగా తింటారు. మీరు కూడా మాంసాహారులైతే, త్రిపురలో అనేక కొత్త రకాల వంటకాలను ప్రయత్నించవచ్చు.

6. ఒడిషా: ఒడిషా చేపలు, మటన్ వంటకాలకు ప్రసిద్ధి చెందింది. ఇక్కడి స్థానిక వంటకాల్లో మాంసాహారం ఒక ముఖ్యమైన భాగం. మీరు ఎప్పుడైనా ఒడిషాను సందర్శించే అవకాశం వస్తే, ఖచ్చితంగా ఇక్కడి కారంగా ఉండే కూరలను ప్రయత్నించండి.

5. తమిళనాడు: తమిళనాడులో 97.65శాతం మంది మాంసాహారులు. చికెన్ చెట్టినాడ్ ఇక్కడ బాగా ప్రాచుర్యం పొందింది. దీనిని కారంగా, సుగంధ ద్రవ్యాలతో తయారు చేస్తారు. మటన్ బిర్యానీని కూడా చాలా ఇష్టంగా తింటారు. దీనితో పాటు, అనేక చికెన్, చేపల వంటకాలను కూడా ఎక్కువగా తింటారు.

4. ఆంధ్రప్రదేశ్: ఆంధ్రప్రదేశ్ ప్రజలలో 98.25శాతం మంది మాంసాహారులు. రాష్ట్రంలో కారంగా, రుచికరమైన మాంసాహారం చాలా ఉంది. ఇక్కడి ప్రత్యేక వంటకాల్లో ఆంధ్రా స్టైల్ చికెన్, మటన్ కర్రీ ఉన్నాయి. దీనికి గోంగూర లేదా ముంగ్కాయ (డ్రమ్ స్టిక్) కూడా కలిపి వండుతారు. చేపల పులుసు, రొయ్యల ఇగురు వంటి సముద్ర ఆహార వంటకాలు కూడా ఇక్కడ బాగా ప్రాచుర్యం పొందాయి.

3. కేరళ: కేరళలో 99.1శాతం మంది మాంసాహారులు. ఇక్కడి మాంసాహార వంటకాలు చాలా గొప్పవి, వైవిధ్యమైనవి. వీటిలో చేపలు, చికెన్, ఎర్ర మాంసం వంటకాలు ఎక్కువ. వీటిని కొబ్బరి పాలు, మిరపకాయలు, వివిధ సుగంధ ద్రవ్యాలతో రుచికరంగా తయారు చేస్తారు. ప్రసిద్ధ వంటకాల్లో నాదన్ కోజి వరుత్తతు (కారంగా ఉండే చికెన్ ఫ్రై), కేరళ రొయ్యల కూర ఉన్నాయి. ఇది రుచికరమైనది.


2. పశ్చిమ బెంగాల్: పశ్చిమ బెంగాల్‌లో 99.3శాతం మంది ప్రజలు మాంసాహారాన్ని ఆస్వాదిస్తారు. ఈ రాష్ట్రంలో అత్యంత ప్రజాదరణ పొందిన వంటకాల్లో కోషా మాంగ్‌షో, ఉడికించిన మటన్ కర్రీ, హిల్సా చేపల వంటకాలు. ఉదాహరణకు మాచెర్ జోల్, కారంగా ఉండే చేపల వంటకం. బెంగాలీ వంటకాల్లో చింగ్రి మలై కర్రీ (కొబ్బరి పాలలో రొయ్యలు), అనేక రుచికరమైన చికెన్ మటన్ వంటకాలు ఉన్నాయి.

1. నాగాలాండ్: నాగాలాండ్‌లో 99.8శాతం మంది ప్రజలు మాంసాహారం తింటారు. ఈ రాష్ట్రం గొప్ప, వైవిధ్యమైన మాంసాహార వంటకాలకు ప్రసిద్ధి చెందింది. ఒక సాధారణ నాగ థాలీలో బియ్యంతో వండిన అన్నం, వండిన కూరగాయలు, స్థానిక మూలికలతో వండిన వివిధ మాంసాలు, వెదురు రెమ్మలు, పులియబెట్టిన ఆహారాలు ఉంటాయి. పంది మాంసం, కోడి మాంసం, చేపలు, గొడ్డు మాంసం ఇక్కడ సర్వసాధారణం. అయితే, కొన్ని ప్రాంతాలలో జింకలు, అడవి పంది, కుక్క మాంసం కూడా తింటారు. భారతదేశంలోని ఈ 10 రాష్ట్రాలు వాటి ఆహార వైవిధ్యానికి ప్రసిద్ధి చెందడమే కాకుండా దేశంలోని అనేక ప్రాంతాలలో మాంసాహార ఆహారాన్ని ఎంతో ఉత్సాహంగా వినియోగిస్తున్నారని కూడా చూపిస్తున్నాయి. అది కారపు కూరలు అయినా లేదా సీ ఫుడ్ అయినా ప్రతి రాష్ట్రానికి దాని స్వంత ప్రత్యేక రుచి ఉంటుంది.

# ఆసుపత్రిలో చేరిన నవీన్ పట్నాయక్

భువనేశ్వర్: ఒడిశామాజీ ముఖ్యమంత్రి, బీజేడీ చీఫ్ నవీన్ పట్నాయక్ భువనేశ్వర్‌లోని ఎస్‌యూఎం అల్టిమేట్ మెడికేర్‌లో చేరారు. డీహైడ్రేషన్‌తో బాధపడుతుండటంతో ఆదివారం సాయంత్రం 5.15 గంటలకు ఆయనను ఆసుపత్రిలో చేర్చారు. చికిత్సకు సహకరిస్తున్నారని, ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఆయనకు చికిత్స అందిస్తున్నారు. నవీన్ పట్నాయక్ ఆదివారంనాడు తనకు అసౌకర్యంగా ఉందని చెప్పడంతో వైద్యుల బృందం ఆయన ఇంటికి వచ్చి వైద్య పరీక్షలు నిర్వహించింది. అనంతరం ఆయనను మెడికేర్ ఆసుపత్రిలో చేర్చారు. 78 ఏళ్ల నవీన్ పట్నాయక్ సర్వికల్ ఆర్థరైటిస్‌కు ఇటీవల ముంబైలో స్పైనల్ సర్జరీ చేయించుకున్నారు. జూలై 12న తిరిగి ఒడిశా చేరుకున్నారు. 21 రోజుల చికిత్స తర్వాత భువనేశ్వర్ చేరుకున్న ఆయనకు ఘనమైన స్వాగతం లభించింది.

# సినిమా



## కొత్తిల్లు కొన్న 'బ్రహ్మముడి' నటుడు మానస్

సూపర్ హిట్ సీరియల్ బ్రహ్మముడి తో ఒక్కసారిగా పాపులర్ అయ్యాడు మానస్ నాగులపల్లి. ఇందులో రాజ్ గా అతని అభినయం అందరినీ ఆకట్టుకుంది. అంతకు ముందు చాలా సినిమాలు, సిరీసుల్లో హీరోగా, సహాయక నటుడిగా యాక్ట్ చేశాడు. బిగ్ బాస్ ఐదో సీజన్ లోనూ మెరిశాడు. కానీ బ్రహ్మముడి సీరియల్ తోనే మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇటీవలే జబర్దస్త్ యాంకర్ గానూ బాధ్యతలు స్వీకరించాడీ హ్యాండ్సమ్ యాక్టర్. మొత్తానికి టీవీ షోస్, ప్రోగ్రామ్స్, ఈవెంట్స్ తో రెండు చేతులా సంపాదిస్తున్నాడు మానస్. ఈ క్రమంలోనే అతను కొత్త ఇల్లు కొనుగోలు చేశాడు. హైదరాబాద్ ఎస్ఆర్ నగర్‌లో ఓ ఫ్లాట్ ను కొన్న మానస్ తాజాగా గృహ ప్రవేశం కూడా చేశాడు. ఇందుకు సంబంధించిన వీడియోను మానస్ తల్లి పద్మిని సోషల్ మీడియాలో ఓ వీడియో షేర్ చేసింది. డ్రీమ్ హౌస్ కల నెరవేరిందని తెలిపింది. భర్త ఎన్‌వీ రావు, కుమారుడు మానస్, కోడలు శ్రీజ, మనవడు ధ్రువతో కలిసి గృహప్రవేశం చేసినట్లు ఆమె తెలిపింది. ఈ వేడుకలో మానస్ కుటుంబ సభ్యులతో పాటు అతి కొద్ది మంది స్నేహితులు, సన్నిహితులు మాత్రమే పాల్గొన్నారు. కాగా మానస్ 2023లో ?శ్రీజను పెళ్లి చేసుకున్నాడు. వీరికి గతేడాది కుమారుడు ధ్రువ జన్మించాడు. నరసింహ నాయుడు, వీడే, అర్జున్ తదితర చిత్రాల్లో బాలనటుడిగా మెప్పించాడు. ఆ తర్వాత 2011లో 'ఝలక్' సినిమాతో హీరోగా మారాడు. గ్రీన్ సిగ్నల్, కాయ్ రాజా కాయ్, గోలీ సోడా, ప్రేమికుడు, క్షీరసాగర మథనం సినిమాలతో అలరించాడు. ఆ తర్వాత బిగ్‌బాస్ తెలుగు 5వ సీజన్‌లో పాల్గొని గ్రాండ్ ఫినాలే వరకు వచ్చాడు. ఇక ఈ షో నుంచి బయటకు రాగానే కోయిలమ్మ, బ్రహ్మముడి సీరియల్స్ తో బుల్లితెర ఆడియెన్స్ ను పలకరించాడు. ఇప్పుడు పలు సీరియల్స్ తో పాటు జబర్దస్త్ షోకు యాంకర్ గానూ వ్యవహరిస్తున్నాడు.





## ఆరోగ్యానికి సంజీవిని ఈ పండు.. వారానికి ఒక్కసారి తిన్నా ఆ సమస్యలకు ఛూమంత్రమే..

కివి పండులో ఎన్నో పోషకాలతో పాటు ఔషధ గుణాలు దాగున్నాయి.. రోజుకు ఒక కివి పండు తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు.. కివి పండ్లలో మన శరీరానికి మేలు చేసే అనేక పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ పండ్లలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. కివి పండ్లలో ఉండే విటమిన్ సి రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. ఇది కాలానుగుణ వ్యాధుల నుండి రక్షిస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కివి పండులో విటమిన్లు సి, కె, ఇ, ఫోలేట్, పొటాషియం, ఫైబర్ వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, జీర్ణక్రియకు సహాయపడతాయి.

కివి పండ్లు తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు..

కివి పండ్లు తినడం వల్ల జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది. జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా మారడంతోపాటు.. ప్రేగులు శుభ్రపడతాయి. ఈ పండ్లు తినడం వల్ల మన శరీరంలో మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది గ్యాస్, ఆమ్లత్వం, మలబద్ధకం నుండి ఉపశమనం కలిగిస్తుంది.

కివి పండ్లలో ఆక్టినిడిన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది మనం తినే ఆహారంలోని ప్రోటీన్లను జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. కివి పండ్లలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో రక్త సరఫరాను మెరుగుపరుస్తుంది.. ఇంకా బిపిని నియంత్రించి అధిక రక్తపోటును తగ్గిస్తుంది.

ఈ పండ్లలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండెను ఆక్సీకరణ ఒత్తిడి నుండి రక్షిస్తాయి. దీనివల్ల గుండెపోటు ప్రమాదం తగ్గుతుంది. కివి పండ్లలోని ఫైబర్ శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది.


కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉన్నవారు ప్రతిరోజూ కివి పండు తినడం ద్వారా ఈ సమస్య నుంచి బయటపడవచ్చు. కివి పండ్లలో విటమిన్ సి కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది మన శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది.

కివి పండ్లలో విటమిన్ ఇ కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది చర్మాన్ని ఆక్సీకరణ ఒత్తిడి నుండి రక్షిస్తుంది. ఇది చర్మ కణాలకు నష్టం జరగకుండా నిరోధిస్తుంది. ఫలితంగా, చర్మంపై వృద్ధాప్య సంకేతాలు ఉండవు. చర్మం ఎల్లప్పుడూ ప్రకాశవంతంగా, యవ్వనంగా కనిపిస్తుంది.

కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది..

కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్‌లను నిరంతరం ఉపయోగించడం వల్ల కళ్ళపై చాలా ఒత్తిడి పడుతుంది. కంటి చూపు దెబ్బతింటుంది. అటువంటి పరిస్థితిలో, కివి పండు తినడం కళ్ళకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. కివి పండులో లభించే విటమిన్లు %-% ఖనిజాలు రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. ఇది కళ్ళకు సరైన రక్త ప్రసరణను నిర్ధారిస్తుంది. ఇది ఆప్టిక్ నరాలను బలపరుస్తుంది. కంటి దృష్టిని మెరుగుపరుస్తుంది.

కివి పండులో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. ఇది కంటి అలసటను నివారిస్తుంది. కివి పండులో రాగి పుష్కలంగా ఉంటుంది. ఇది కంటి నరాల ఆరోగ్యానికి అవసరమైన పోషకం. ఇది కంటిశుక్లాలను నివారిస్తుంది. కివి పండులో విటమిన్ సి %-% యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది కళ్ళలో చికాకు, వాపు, ఎరుపును నివారిస్తుంది. కివి పండు తినడం వల్ల మధుమేహ వ్యాధిగ్రస్తులలో దృష్టి సమస్యలు కూడా తగ్గుతాయి.



## కాఫీ అలవాటు ఉన్నవారికి షాకింగ్ న్యూస్..

కాఫీ చాలా మందికి ఇష్టమైన డ్రింక్. కానీ కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారు కాఫీ తాగడం మానుకోవడమే మంచిది. కాఫీలో ఉండే కెఫీన్ వల్ల కొన్ని దుష్ప్రభావాలు కలుగుతాయి. అవేంటో ఎవరు జాగ్రత్తగా ఉండాలో ఇప్పుడు మనం వివరంగా తెలుసుకుందాం.

కాఫీ వల్ల కలిగే దుష్ప్రభావాలు

నిద్రలేమి.. కెఫీన్ నిద్రను ప్రభావితం చేస్తుంది. ముఖ్యంగా సాయంత్రం లేదా రాత్రి పూట కాఫీ తాగితే నిద్ర పట్టడం కష్టమవుతుంది.

ఆందోళన, వణుకు.. ఎక్కువ కెఫీన్ తీసుకోవడం వల్ల నాడీ వ్యవస్థ ఉత్తేజితమై ఆందోళన, చిరాకు, చేతులు వణకడం వంటివి జరగవచ్చు.


జీర్ణ సమస్యలు.. కాఫీలోని ఆమ్ల గుణం వల్ల ఖాళీ కడుపుతో తాగితే కడుపులో మంట, ఎసిడిటీ, గ్యాస్, అజీర్తి వంటి సమస్యలు రావచ్చు. ఇది అల్సర్స్ లేదా పేగు రుగ్మతలకు కూడా దారితీసే అవకాశం ఉంది.

గుండె వేగం పెరగడం.. గుండె జబ్బులు ఉన్నవారిలో కాఫీ వల్ల గుండె వేగం పెరుగుతుంది. ఇది ప్రమాదకరం.

ఎవరూ కాఫీకి దూరంగా ఉండాలి..?

గర్భిణీలు.. రోజుకు 200 మిల్లీగ్రాముల కంటే ఎక్కువ కెఫీన్ తీసుకోవడం వల్ల పుట్టబోయే శిశువు బరువు తక్కువగా ఉండటం. నెలలు నిండకుండా ప్రసవం లేదా గర్భస్రావం జరిగే ప్రమాదం ఉంటుంది.

గుండె జబ్బులు ఉన్నవారు.. అధిక రక్తపోటు, అరిథ్మియా (%జాతీతీష్ట్రవ్ష్రఎఋ%) లేదా ఇతర గుండె జబ్బులు ఉన్నవారు కాఫీ తాగే ముందు డాక్టర్ సలహా తీసుకోవడం తప్పనిసరి.




## ఐపీఎల్ లో అదరగొట్టినా.. ఆసియా కప్‌లో ఆ ముగ్గురికి చోటు కష్టమే


ఐపీఎల్ అనేది ఎప్పుడూ భారత జట్టులో స్థానం కోసం ఆటగాళ్లకు ఒక వేదికగా నిలుస్తుంది. ఐపీఎల్‌లో అద్భుతంగా రాణిస్తే జాతీయ జట్టులో చోటు దక్కించుకోవడం సులభం. అయితే, ఆసియా కప్ 2025కి ఈ సూత్రం పనిచేయడం కష్టంగా మారింది. ఈ టోర్నమెంట్ భారత్-వెస్టిండీస్ టెస్ట్ సిరీస్‌కు కొన్ని రోజుల ముందుగానే జరగడం వల్ల, ఆటగాళ్ల వర్క్ లోడ్, ఫార్మాట్‌కు తగిన వ్యూహాలు, టీం మేనేజ్మెంట్ వంటి అంశాలను సెలెక్టర్లు జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు. దీనితో ఐపీఎల్ 2025లో టాప్ పర్ఫార్మర్స్ కూడా ఈసారి భారత జట్టులో చోటు కోల్పోయే ప్రమాదం ఉంది.సాధారణ పరిస్థితుల్లో బుమ్రా వంటి ఆటగాడిని టీ20 జట్టు నుండి పక్కన పెట్టడం అసాధ్యం. అయితే, ఆసియా కప్ తర్వాత వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్ ఉన్నందున, సెలెక్టర్లు అతని వర్క్ లోడ్ తగ్గించి, టెస్ట్ మ్యాచ్‌లకు ప్రాధాన్యత ఇవ్వాలని భావిస్తున్నారు. టెస్ట్ క్రికెట్‌లో అతని ప్రాధాన్యత, రాబోయే హోమ్-అండ్-అవే సీజన్‌ల దృష్ట్యా, అతనికి విశ్రాంతి ఇవ్వాలని నిర్ణయం తీసుకోవచ్చు. అంతేకాకుండా, బుమ్రా లేనప్పటికీ భారత్ వన్డే ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచింది.

శ్రేయాస్ అయ్యర్

శ్రేయాస్ అయ్యర్ ఐపీఎల్ 2025లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచి, 650 పరుగులు చేసి తన జట్టును విజయపథంలో నడిపించారు. 2023 వన్డే ప్రపంచ కప్ నుంచి 2025 ఛాంపియన్స్ ట్రోఫీ వరకు అతను జట్టుకు మ్యాచ్ విన్నర్‌గా నిలిచారు. ఐపీఎల్‌లో అతను తన సామర్థ్యాన్ని మరోసారి రుజువు చేసుకున్నారు. కానీ, ఇప్పుడు జట్టులో సంజు శాంసన్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ వంటి ఆటగాళ్లు ఉండటంతో అయ్యర్‌కు చోటు దక్కడం కష్టం కావచ్చు.

కేఎల్ రాహుల్

కేఎల్ రాహుల్ ఢిల్లీ క్యాపిటల్స్ తరపున అరంగేట్రం చేసిన మొదటి సీజన్‌లోనే 13 మ్యాచ్‌లలో 149.72 స్ట్రైక్ రేట్‌తో 539 పరుగులు సాధించారు. అతని నిలకడగా రాణిస్తున్నప్పటికీ టీ20 ఫార్మాట్‌లో సంజు శాంసన్, ధ్రువ్ జురెల్ వంటి యువ వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్‌లకు సెలెక్టర్లు ప్రాధాన్యత ఇస్తున్నట్లు కనిపిస్తోంది. రాహుల్ తన చివరి టీ20 మ్యాచ్ 2022 ప్రపంచ కప్ సెమీఫైనల్‌లో ఆడారు. ఇటీవలి కాలంలో అతన్ని జట్టులో తీసుకోకపోవడం, టీ20లో మరింత దూకుడుగా ఉండే టాప్ ఆర్డర్‌కు సెలెక్టర్లు మొగ్గు చూపుతున్నారని స్పష్టం చేస్తుంది.




Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..